## అధికారంలోకి వచ్చాక ఆళ్లగడ్డను అభివృద్ధి చేసి చూపిస్తాం..

**- మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ**

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలో వైసీపీ కమిషన్ల పాలనకు స్వస్తిపలికి టిడిపికి అధికారం కట్టబెట్టెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి అధికారం లోకి రాగానే అన్ని సమస్యలను పరిష్కరించి ఆళ్లగడ్డను అభివృద్ధి చేసి చూపిస్తామని మాజీ మంత్రి భూమా అఖీ లప్రియ అన్నారు. మంగళవారం పట్టణంలోని కోవెలకుంట్ల రోడ్డు, దొమ్మరకాలనీ ప్రాంతాల్లో బాబుష్యురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టిడిపి ప్రభుత్వం చేసే అభివృద్ధి పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో ఆళ్లగడ్డలో ప్రజలు స్వేచ్ఛగా ప్రశాంతంగా ఉండేవారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక దౌర్జన్యాలు దోపీడిలు అధికమయ్యాయని ఆళ్లగడ్డలో నీటి సమస్య ఉన్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా షాపుల ముందు గోతులు తవ్వి మట్టిని అమ్ముకున్న దుస్థితి ఆళ్లగడ్డ నాయకులకు పట్టిందని చిన్న చిన్న వ్యాపారస్థులను ఇబ్బంది పెడుతూ కమిషన్లు వసూలు చేస్తున్నారని అరోపించారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఆళ్లగడ్డలో నీటి



సమస్య తీర్చేందుకు అభివృద్ధి పనులు చేశామని వైసీపీ ప్రభుత్వం వాటిని కొనసాగించి వుంటే ఆళ్లగడ్డలో నీటి సమస్య ఉండేది కాదన్నారు. ముందు జాగ్రత్త చర్యగా నీటి సమస్య తీర్చేందుకు కెసి కెనాల్ నుండి నీటిని మళ్లించి గనులన్ని నింపివుంటే బోర్లు అన్నిరీచార్జ్ అయి నీటి సమస్య ఉండేది కాదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఆళ్లగడ్డ నుండి అమరావతి వరకు అభివృద్ది అంటే ఏమిటో చూపిస్తామని ఆ దిశగా టిడిపిలో చేరికలు పెద్దస్థాయిలో జరుగుతున్నాయన్నారు. పట్టణంలో ఇంటింటికి తిరుగుతుంటే ప్రతి ఒక్కరు ఆళ్లగడ్డ అభివృద్ధి కోసం టిడిపి జెండా ఎగురవేయాలని ఎదురుచుస్తున్నారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ ఉశేన్‌బాష, చింతకుంట శేఖర్‌రెడ్డి, నాగాంజనేయులు, రాంపుల్లారెడ్డి, నక్కలదినె శ్రీనివాసరెడ్డి, రామాచారి, మాజీ కౌన్సిలర్ వీరన్న, భాస్కర్‌యాదవ్, నారాయణగౌడ్, దొమ్మర రవి, రమీజా, నూర్జహాన్, జె సత్యం, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాకు సిఆర్‌పిఎఫ్ బలగాలు త్వరలో రానున్న సందర్భంగా వారు ఉండటానికి కావాల్సిన వసతి సౌకర్యాలను మంగళవారం జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి ఆళ్లగడ్డ పట్టణంలోని ఒక స్కూల్‌ను దగ్గరుండి పరిశీలించారు. అనంతరం ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మకమైన కోటకందు కూరు గ్రామంలోని పోలింగ్‌స్టేషన్‌ను తనిఖీచేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలతో సమావేశమయి ఎన్నికలు దగ్గరపడుతున్న సందర్భంగా ఎలాంటి భయాలకు లోనుకాకుండా ఉండాలని ఎన్నికలు ప్రశాంతవాతవరణంలో జరిగే విధంగా పోలీసువారికి పూర్తిగ సహకరించాలని సమస్యలు సృష్టించుకొని పోలీస్ చర్యలకు గురికాకూడదన్నారు. మీ గ్రామం నేషనల్ హైవే దగ్గరగా ఉంది కావునా ప్రజలు ఏవరు రోడ్డు ప్రమాదాలకు గురికాకూడదని, రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రతిఒక్కరు మోటర్‌సైకిల్‌పై ప్రయాణించేటప్పుడు హెల్మెంట్ ధరించాలన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న కారణంగా అందరు అప్రమత్తంగా ఉండాలని మీ యొక్క వ్యక్తిగత వివరాలు, ఓటిపిలు ఏవరికి షేర్ చేయవద్దని అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగం ఇప్పిస్తామని మాయమాటలుచెప్పి మిమ్ములను మోసం చేసే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి ఉద్యోగానికి కొన్ని నియమ నిబంధనలు ఉంటాయని వాటి ప్రకారం నియమకాలు జరుగుతాయని దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. ఈకార్యక్రమలో ఆళ్లగడ్డ డిఎస్పీ షర్ఫుద్దీన్, స్పెషల్ బ్రాంచి డిఎస్పీ కెవి సంతోష్, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# లోకల్.. నాన్ లోకల్.. రచ్చ..!

- ఉమ్మడి జిల్లాలో ఎస్సీ నియోజకవర్గాల్లో నాన్ లోకల్ అభ్యర్థులు
- స్థానిక ఆశావాహుల నుంచి వ్యతిరేకత
- ఓటర్లలో పెరుగుతున్న నాన్ లోకల్ ఫీలింగ్
- స్థానికత ససమ్యను అధిగమిస్తారా..?

స్థానికేతరులు శాసనసభ్యులుగా పోటీ చేసి గెలుస్తారా..? అన్నది ఉమ్మడి జిల్లాలో జరుగుతున్న ఒక రాజకీయ చర్చ. ఉమ్మడి జిల్లాలో కోడుమూరు, నందికొట్కూరు రిజర్వుడు నియోజకవర్గాలలో అధికార పార్టీ స్థానికేతరులను బరిలోకి దింపింది. అయితే స్థానికంగా ఎమ్మెల్యే సీటు ఆశించిన ఆ పార్టీ నాయకులు ఈ విషయంలో తీవ్ర సంతృప్తి వెలిబుచ్చుతున్నారు. అంతటితో ఆగక ఓటర్లలో సైతం నాన్ లోకల్ ఫీలింగ్‌ను తీసుకువచ్చారు. దీంతో అధికార పార్టీ బరిలోకి దింపిన నాన్ లోకల్ అభ్యర్థులు విజయం సాధిస్తారా..? అనే విషయంపై చర్చ ఊపందుకుంది. కాగా ప్రతిపక్ష పార్టీలు స్థానికులకు అవకాశం ఇస్తుండటంతో అక్కడ అధికార వైసిపి గెలుస్తుందా అనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి.









**కర్నూలు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండు ఎస్సీ నియోజకవర్గాలలో అధికార పార్టీ ప్రకటించిన అభ్యర్థుల విషయంలో ఆ పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకులలో కొంత వ్యతిరేకత వ్యక్తం అయింది. అందుకు కారణం ఆయా నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యే సీటు చాలామంది ద్వితీయ శ్రేణి నాయకులు ఆశించారు. వారిని కాదని కొత్తవారిని అభ్యర్థిగా ప్రకటించడంతో వారిలో తీవ్ర నిరాశ విస్పృహలతో కూడిన వ్యతిరేకత వచ్చింది. ఈ విషయంలో కోడుమూరు నియోజకవర్గ పరిధి ఒక విధంగా ఉంది. అక్కడ ఇద్దరు ముగ్గురు ద్వితీయ శ్రేణి నాయకులు సీటును ఆశించారు. అంతేగాక సీటు తమకే వస్తుందన్న నమ్మకంతో ప్రజల్లోకి వెళ్లారు. ప్రజలతో కలిసి చాలా కార్యక్రమాలు చేశారు. ప్రస్తుతం అక్కడ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత కూడా వారు ప్రజల్లోకి వెళ్లడం కార్యక్రమాలు చేయడం ఆపలేదు. దీంతో సదరు ద్వితీయ శ్రేణి నాయకులు ఎన్నికల బరిలో నుంచి తప్పుకోలేదని సీటు కోసం ఇంకా ఆశతోనే ఉన్నారనిపిస్తోంది. చివరి క్షణంలో ఇండిపెండెంట్‌గా కానీ, మరో పార్టీ నుంచి గాని పోటీ చేస్తారని అనుమానాలు కూడా ఉన్నాయి, ఇక నందికొట్కూరు నియోజకవర్గం పరిస్థితి మరో విధంగా ఉంది. అక్కడ సిట్టింగ్ శాసనసభ్యులు అర్థర్‌కు సీటు ఇవ్వలేదు. మరో అభ్యర్థిని క్యాండిడేట్‌గా ప్రకటించారు. దీంతో అర్థర్ వర్గం మొత్తం వ్యతిరేకత వెలిబుచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్యేకు సంబంధించిన వర్గం అంటే కొంత బలంగానే ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే గ్రూపు మొత్తం ఆ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తుంది. అవసరమైతే మరో పార్టీ నుంచి ఎన్నికల బరిలో దిగుతాడని చర్చ కూడా నడుస్తుంది. దీంతో అక్కడ కూడా లోకల్ నాన్‌లోకల్ అనే ఫీలింగ్ బలంగా వినిపిస్తోంది. మరి రెండు నియోజకవర్గాలలో స్థానికులు స్థానికేతరులు అనే భావన కారణంగా ఎన్నికల్లో గెలుపు ఓటములు ఉంటాయా అనే చర్చ జరుగుతుంది. అయితే వైసిపి అభ్యర్థులు నాన్ లోకల్ ఫీలింగ్ నుంచి ఓటర్లకు దగ్గర అయితే వారికి గెలుపు చాలా సునాయసమే. అయితే మరి నాన్ లోకల్ ఫీలింగ్ ఓటర్లు మర్చిపోయేలాగా ఆ పార్టీ నాయకులు పనిచేస్తారా అనే విషయం ఆసక్తికరంగా ఉంది. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి స్థానికుడా స్థానికేతరుడా అనే విషయం కచ్చితంగా ఓటరును ప్రభావితం చేస్తుంది. స్థానిక నాయకుడు అయితే నియోజకవర్గ

● వివరాలు 2లో

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.2.53 కోట్లు



**మంత్రాలయం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఫిబ్రవరినెలకు గాను రూ.2,53,73,131 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు మంగళవారం విలేకరులకు తెలిపారు. 29 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఇందులో బంగారం 0.092 గ్రాములు, వెండి 0.720 గ్రాములు, 0.959 గ్రాముల వెండి బిస్కెట్లుభక్తులు సమర్పించినట్లు వెల్లడించారు. ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.

## మహాశివరాత్రి బ్రహోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి27, ప్రభాతవార్త** శ్రీగిరిక్షేత్రంలో మార్చి 1 వ తేది నుండి 11 వ తేది వరకు అంగరంగ వైభవంగా శ్రీశైలం జరిగే బ్రహ్మోత్సవాలకు మంగళవారంనాడు ప్రముఖులకు శ్రీశైలదేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు ఆహ్వాన పత్రికలను అందజేసారు. వీరిలో ఏపి ప్రభుత్వ ప్రదానకార్యదర్శి డా.కె.జవహర్‌రెడ్డి, దేవదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ ఇరువురి ప్రముఖులను కలసి ఆహ్వానపత్రికలను అందజేసారు. ఈ సందర్భంగా ప్రముఖులకు అర్చకస్వాములు వేద అశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేయడం జరిగింది.





## వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పసుపల గ్రామ సచివాలయం పరిధిలో గల చిన్నరాజుపాలెం, పెద్దరాజుపాలెం, పసుపల గ్రామాల్లో రూ.3,08,93,000లతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, రైతుల కొరకు గోదాము, సీసీ రోడ్లు, డ్రైన్లు, తారు రోడ్డు పనులను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎ ర్రబోతుల పాపిరెడ్డిలు ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలకు పసుపల గ్రామ సచివాలయ పరిధిలో గల గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. అనంతరం 106 మంది లబ్దిదారులకు



భూపంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టాలు పంపిణీ చేశారు. అలాగే చిన్నరాజుపాలెంలో రూ.25లక్షలతో సీసీరోడ్లు, డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరిగింది. పెద్దరాజుపాలెం మెట్ట నుంచి కాలేనాయక్ తండా వరకు రూ.68లక్షలతో తారు రోడ్డు నిర్మాణం, పెద్దరాజుపాలెంలో రూ.30లక్షలతో సీసీ రోడ్లు మరియు డ్రైన్లు, పసుపల గ్రామంలో రూ.20లక్షలతో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్లు, పసుపల గ్రామంలో రూ.38లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, నందవరం సహకార సొసైటీ ద్వారా ఎంఎఫ్ఎఫ్‌డీ నిధులు రూ.88.13లక్షలతో రైతులకు గోదాము నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పసుపల గ్రామ సచివాలయం పరిధిలో కనివిని ఎరుగని రీతిలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఐదు సంవత్సరాల కాలంలో రూ.32,26,61,975లు సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి పేదవాడు లబ్దిపొందడం జరిగిందని అలాగే సంక్షేమంతోపాటు రూ.3,08,93,000 పసుపల గ్రామ సచివాలయ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని మరో ఒక కోటి రూపాయల మేర తుది దశలో నిర్మాణంలో ఉన్నాయని త్వరలోనే వాటిని కూడా ప్రారంభోత్సవం కూడా చేయడం....

● వివరాలు 2లో

## కోడ్ వస్తేనే కొమ్ము కొట్టేందుకు..
## నేతలు సిద్ధమవుతున్నారా..!

- నియోజకవర్గంలో అధికారం పార్టీ నుండి టీడీపీలోకి భారీగా చేరికలు ఉంటాయని ఊపందుకున్న ప్రచారం
- పార్టీ నేతలకు అనుమానం రాకుండ ఉండేందుకు నానా తంటాలు పడుతున్న జంప్ జిలానీలు
- నాడు నాయకుల నుండి నేడు దిగువస్థాయికి.. పాకిన అధికార దాహం
- ఊసరవిల్లే ఉలిక్కిపడేంత వేగంగా రంగులు మారుస్తున్న రాజకీయ నాయకులు

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల కోడ్ వస్తేనే ఉన్న పార్టీకి కొమ్ముకొట్టి మరో పార్టీలో చేరేందుకు నాయకులు సిద్ధమవుతున్నారన్న ప్రచారం నియోజకవర్గంలో ఊపందుకుంది.2024 ఎన్నికల నగరా మరో 15 రోజుల్లో మోగొచ్చన్న వివిధ వార్త కథనాలతో నాడు నాయకులకే పరిమితమైన అధికార దాహం నేడు కిందిస్థాయి శ్రేణుల్లోను మొదలైంది.రాజకీయాల్లో ప్రస్తుతం మారుతున్న నాయకులను చూసి అతి వేగంగా రంగులు మార్చే ఊసరవెల్లి సైతం ఉలిక్కిపడేంతస్థాయికి నాయకుల తీరు దిగజారిందని పలువురు చర్చించుకుంటున్నారు.

**బేతంచెర్ల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తాదన్న సర్వేలు, ఊహగానాలు బలంగా వినిపిస్తుండడంతో డోన్ నియోజకవర్గంలోని అధికార పార్టీలో ఇప్పటి వరకు అధికారం అనుభవించిన పలువురు నాయకులు, కార్యకర్తలు సైతం మరో మారు అధికారం అనుభవించాలనే తపనతో టీడీపీలోకి చేరేందుకు తెరవెనుక పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. దీనికి తోడు టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని ప్రకటించడంతో గత కొన్ని దశాబ్ధాలుగా ఆ కుటుంబంతో సంబంధాలు ఉన్న పలువురు అధికార పార్టీ నాయకులు ఎన్నికల కోడ్ వెలువడితేనే ఉన్న పార్టీకి కొమ్ముకొట్టి టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని ప్రచారం ఊపందుకుంది. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న వైసీపీ ప్రభుత్వంలో ముందుగానే తాము పార్టీ మారుతున్నమన్నా సమాచారం తెలిస్తే ఎక్కడ



ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతూనే పార్టీ మార్పు సమాచారాన్ని బయటకు పొక్కకుండా ఉండేందుకు నానా తంటాలు పడుతున్నారు. రోజుకు ఒక పార్టీ మారే పలువురు నాయకులను చూసి ప్రజలు అసహించుకుంటున్నా అధికారం తప్ప అవేమి మాకు పట్టవన్న వారి తీరు రంగులు మార్చే ఊసరవెల్లికి సైతం ఉలిక్కిపడేంత స్థాయి నాయకులు దిగజారని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఎన్నికల కోడ్ అనంతరం ఎంత మంది నాయకులు ఎటు నుండి ఎటు వైపు జంప్ జిలానీలుగా మారుతారోనన్నది వేచి చూడాల్సిందే.

# ఆత్మకూరులో తెలుగుదేశం పార్టీకి.. వెలువెత్తుతున్న ప్రజాధరణ

: టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి బుడ్డా సమక్షంలో చేరికలు

: గత నాలుగు నెలల నుంచి ఉపందుకుంటున్న పార్టీ క్యాడర్

**ఆత్మకూరు ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** మరో నెల రోజులో ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో పార్టీ చేరికలతో ఉపందుకున్న తెలుగుదేశం పార్టీ క్యాడర్ శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు పట్టణంలో మంగళవారం తెలుగుదేశం పార్టీకి వెలువెత్తుతున్న ప్రజాధరణగా టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు జననీరాజనంతో పలు వార్డులలో మేళాతాలలో భారీ గజమాలలతో ఆహ్వానం పలుకుతున్నారు. ముందుగా పట్టణంలో పలువురు ప్రముఖులను మార్యదపూర ంగా కలిశారు. అనంతరం పట్టణంలోని 12వ వార్డులో మైనార్టీల ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపిలో పార్టీలో చేరిక కొనసాగించారు. 20వవార్డులో వైసిపి నాయకులు బి.గపూర్, వాజిద్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసిపినీ వీడి టిడిపిలో చేరారు. 11వ వార్డులో రిటైర్డ్ ఆర్‌టిసి డ్రైవర్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు పార్టీలో చేరికలు కొనసాగించారు. గత మూడు నెలల నుంచి శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో భారీ స్థాయిలో కొనసాగుతున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఈసారి జరగబోయ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆధరించి అధికారంలోకి తీసుకోని రావాలని పిలుపు నిచ్చారు. వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని సేవ బావంతో నియోజకవర్గం ప్రజలకు అండగా ఉంటూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నాయకుడు



మాజీ మంత్రి నారా లోకేష్ నాపై నమ్మకంను ఉంచి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ అభ్యర్థిగా నియమించడం హర్షించదగ విషయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీల అభ్యున్నతి సంక్షేమ కోసం పాటుపడే ప్రభుత్వం తెలుగుదేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మైనార్టీ నాయకులు కలిముల్లా, నాగూర్‌ఖాన్, నబిరసూల్, వెంకటాపురం రాజారెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ రవీంద్రబాబు, మల్లికార్జునరెడ్డి, వివిద వార్డులో పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు, అలిసేర్, రఫిక్, ఫైజుల్లా, రాముడు, వలి, వెంకటేష్, ముర్తుజా, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరిగినా అధికారులే బాధ్యులు

**- విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకురాలు**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**



మార్చి నెలంతా పరీక్షల నెలగా ఉందని పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరిగినా నిర్లక్ష్యభావం కనబరిచినా సంబంధిత అధికారులే బాధ్యులు అవుతారని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకురాలు రాష్ట్ర వయోజన విద్యా డైరెక్టరు ఆర్ఎస్ గంగాభవానీ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఓ పిజి కళాశాలలో ఇంటర్, పదవతరగతి, ఏపీఓఎస్ఎస్ పరీక్షలపై జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన చీఫ్ సూపరింటెండెంట్‌లకు, డిపార్టుమెంట్ అఫీసర్లకు కస్టోడియన్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మార్చి 1 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 18 నుంచి పదవతరగతి పరీక్షలు ఏపీఓఎస్ఎస్ పరీక్షలు కూడ మార్చి నెలలో ప్రారంభం అవుతున్నాయన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 52 పరీక్షా కేంద్రాల్లో 28,402 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. 10వ తరగతి పరీక్షలు 134 పరీక్షా కేంద్రాల్లో 30,242 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. సంబంధిత చీఫ్‌సూపరింటెండెంట్‌లకు, డిపార్టుమెంటల్ అధికారులకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు జిరాక్స్ సెంటర్లను కూడ మూసివేయాలని సూచించారు. 2022 మార్చిలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పోలీస్‌స్టేషన్‌కు, పరీక్షల సెంటర్లకు తరలించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షల కమిషనరు గోపాలు, డిసిఈబి సెక్రెటరీ గంగుల శ్రీనివాసరెడ్డి, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం

**: డీయస్పీ శివనారాయణస్వామి**

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త;** ఎప్పటికప్పుడు కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామని ఆదోని డీయస్పీ శివనారాయణస్వామి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కర్ణాటక మద్యాన్ని ఆటోలో తరలిస్తూ ఆదోని పట్టణంలోని భరత్‌నగర్‌కు చెందిన వెంటకేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డీయస్పీ వివరాలను వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు వెంకటేష్ అనే వ్యక్తి తన అప్పీ ఆటో (ఏపీ39టీజీ 2688)లో కర్ణాటకలోని సిరుగుప్ప నుంచి ఆదోని పట్టణంలోని భరత్‌నగర్‌లోని ఇంటికి 20 బాక్సుల కర్ణాటక మద్యం (1920 టెట్రా ప్యాకెట్లు) తరలిస్తుండగా టూటౌన్ సీఐ గోపీ, పోలీసు సిబ్బంది దాడులు చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో టూటౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## దొంగ సర్టిఫికెట్‌పై విచారణకు జాప్యమేళా...




**- కలెక్టరు ఆదేశాలకు దిక్కులేదా?**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** గ్రంథాల సంస్థలో ఎస్సీ బ్యాక్‌లాగ్ ఉద్యోగ నియామకాల్లో తప్పుడు విద్యార్హతల సర్టిఫికెట్లు సమరించి అఫీస్ సబార్డినేట్ ఉద్యోగం పొందిన టి నాగభాస్కర్ తండ్రి బాలస్వామిపై చర్యలు తీసుకోవాలని పూర్వపు జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సామూన్ ఇచ్చిన అదేశాలకు దిక్కులేదా అంటూ జిల్లా బిటిఎఫ్ అధ్యక్షులు కొప్పెర సతీష్‌కుమార్ ఆరోపించారు. ఈసందర్భంగా వారు మంగళవారం వినతిపత్రం అందజేశారు. తప్పుడు విద్యార్హతల సర్టిఫికెట్ వాస్తవమైందని మోసపూరిత నివేదిక సమర్పించి, పైరవీలకు పాల్పడి దోషులకు సహకరించిన నంద్యాల మండల విద్యాధికారి బ్రహ్మం ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డిపై క్రిమినల్ కేసులు తీసుకోవాలని ఆయన ఆరోపించారు. తప్పుడు సర్టిఫికెట్‌తో ఉద్యోగం పొందారన్న విషయంపై 2023 జూలై 17వ తేదిన అనాటి జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశామన్నారు. స్పందించిన కలెక్టరు విచారణ చేయాలని అదేశించారు. విచారణ అధికారిగా డిఈఓ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టరు అనురాధను నియమించారు. అనురాధ విచారణ పూర్తిచేసి నివేదికన డిఈఓ కార్యాలయంలో గత ఏడాది అక్టోబరు 31న సమర్పించారు. నివేదిక సమర్పించి నాలుగు నెలలు గడుస్తున్నా డిఈఓ నివేదికను జిల్లా కలెక్టరుకు పంపకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు సర్టిఫికెట్ పొందినవారితో అధికారుల మధ్య రహస్య ఒప్పందం జరిగిందని ఆరోపిస్తున్నారు. ఈవిషయంపై జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించగా పలుమార్లు ఫోన్ చేసినప్పటికి లిఫ్ట్‌చేయకపోవడం విశేషం.

## ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



**వెలుగోడు,ఫిబ్రవరి 27,ప్రభా తవార్త:** మండల కేంద్రంలోని డాక్టర్.శివరామిరెడ్డి, డాక్టర్. పద్మావతమ్మ వంశీధర నర్సింగ్ హోమ్ వారి ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింధి. మంగళవారం ఈ క్యాంపులో నంద్యాల పట్టణ ఐకాన్ ఐవిఎఫ్ సంతాన సాఫల్య కేంద్రం నుండి హాజరయిన డాక్టర్.ఎం.తనూజ మాట్లాడుతు గ్రాఆమీణ ప్రాంతాలలో సంతానం లేని సమస్యలతో భాధపడుతున్న వారి సౌలభ్యం కోసం క్యాంపు నిర్వహిస్తున్నామని, సంతాన సాఫల్యం కోసం చిన్నచిన్న సమస్యలను పరీక్షించి మందులతో పాటు వారికి సలహాలు సూచనలు ఇచ్చామని ఆమె తెలిపారు.రాయలసీమ ఐ హాస్పటల్ నుండి డాక్టర్.కె.కావ్య కంటి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ప్రజలు అధిక సంఖ్యలో వైద్య పరీక్షలు చేయించుకున్నట్లుగా నిర్వాహాకులు తెలిపారు.

## ఎన్నికలకు మేము సిద్ధం..!




**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు మేము సిద్ధమని మండల వైసిపి నేతలు పురుషోత్తంరెడ్డి,రామ్మోహన్‌రెడ్డి,రవిచంద్రారెడ్డిలు అన్నారు. మంగళవారం ఎన్నికలకు మేము సిద్ధం..మా బూత్ సిద్ధం..దానిపై విజయవాడలో జరిగిన వర్క్‌షాపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వర్క్‌షాపులో పెద్దకడుబూరు మండలం నుండి హాజరు కావడం జరిగిందని ఎన్నికల్లో చేపట్టవలసిన కార్యక్రమాలపై అన్ని విషయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సూచనలతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడతామన్నారు. వైసిపి గత ఐదేళ్ల కాలంలో పేదప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మరోసారి తమ పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయన్నారు. చంద్రబాబునాయుడు ఎన్ని దొంగ హామీలిచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నాల్గవసారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని వరుసగా మూడోసారి వైసిపి జెండా ఎగురవేస్తామన్నారు. బూత్ స్థాయి నుండే కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## వైభవంగా దస్తగిరి స్వామి 268వ ఉరుసు



**ఆస్పరి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో వెలుగొందుతున్న శ్రీశ్రీ దస్తగిరి స్వామి 268వ ఉరుసు ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాముల వారి మునిమనువళ్లు సత్తార్‌సాహెబ్,హఫీజ్ రహిమ్ముతుల్లా సాహెబ్,అహ్మద్ హుసేన్,దాదాపీర్ సాహెబ్‌ల ఆధ్వర్యంలో దర్గాలో సమాధికి పుష్పాలంకరణ చేశారు. ముందుగా స్వామి వారి అశ్వాన్ని ఊరేగింపుగా నిర్వహించారు. రాత్రి గ్రామపెద్దల సమక్షంలో భక్తిరసములతో కూడిన పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ దస్తగిరి స్వామి ఉత్సవాలు తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఉరుసును నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ నిర్వాహకులు క్రిష్ణమూర్తి,వెంకటరెడ్డి, నర్సి రెడ్డి,కాంతన్నలు ఈ మూడురోజుల పాటు నిర్వహించే ఉరుసు ఉత్సవాల్లో భాగంగా దర్గాలో అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో గ్రామం కిక్కిరిసిపోయింది. రాత్రి పలకలకోళాటం,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామలమ్మ, మల్లికార్జునరెడ్డి,మాజీ సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి,నాయకులు తిక్కయ్య,డిష్ హనుమంతు, సొసైటీ డైరెక్టర్ చిన్నాయప్ప,కరుణాకర్,యల్లప్ప,నరసింహులు,ప్రకాశం అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రహ్మాన్ కుటుంబానికి ఆర్థికసాయం



**నంద్యాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధిః** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అ క్రమ అరెస్టుతో తీవ్ర మనస్థాపం చెంది గుండెపోటుతో మృతిచెందిన టిడిపి కార్యకర్త గాజుల అబ్దుల్ రహ్మాన్ కుటుంబానికి మంగళవారం తెలుగుదేశం పార్టీ రూ.3 లక్షలు వారి బ్యాంకు ఖాతాలో జమచేయడం జరిగింది. గాజుల అబ్దుల్ రహ్మాన్ గుండెపోటుతో మరణించిన విషయాన్ని మున్సిపల్ టిడిపి ఫ్లోర్ లీడర్ మాబు వలి ద్వారా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి నివాళ్లు అర్పించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో మృతిచెందిన కుటుంబాలను పరామర్శించడానికి నారా భువనేశ్వరీ కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేకపోవడంతో అబ్దుల్ రహ్మాన్ కుటుంబానికి టిడిపి పార్టీతరుపున రూ.3లక్షలు బ్యాంకులో జయచేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా అబ్దుల్‌రహ్మాన్ కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని వారిని నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట జమాల్ వలి, బత్తిలి బాషా, మస్తాన్ వలి , ఇజాయతుల్లా, మాబాష, బాషా తదితరులు ఉన్నారు.

## లోకల్.. నాన్ లోకల్.. రచ్చ..!

(మొదటి పేజీ తరువాయి ) : పరిధిలో ప్రజలకు చాలా కాలంగా తెలిసి ఉంటుంది. అదే స్థానికేతరులైతే ఆయన ఎవరు ఆయన గుణగణాలు ఏంటి అనే విషయంపై కూడా స్పష్టత ఉండాలి. స్థానికేతర నాయకుడు మంచివాడని అతని పార్టీ నాయకులు చెప్పినప్పటికీ ప్రజల్లో పెద్దగా స్పష్టత రాదు. నమ్మకం కలగదు. ఎందుకంటే స్థానికరుడు కావున అభివృద్ధి చేస్తాడా... అధికారం అందిపుచ్చుకొని ముందుకు పోతాడా అని ఆలోచిస్తారు. ఓటరు ఆలోచనలు ఈ విధంగా ఉంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు స్థానికేతరుడు అనే విషయాన్ని ఓటర్లకు నొక్కి వక్కానిస్తారు. అతనికి మన నియోజకవర్గంపై ఎలాంటి అవగాహన లేదని, ఆయన మనకు ఏం చేస్తాడని, ఓటర్లను కన్ఫ్యూజ్ చేస్తారు. దీంతో స్థానికేతర నాయకుల విషయంలో ఓటర్లు సైతం కొంతవరకు సందిగ్ధంలో ఉంటారు. ఇక స్థానికేతర నాయకునికి అండగా ఉండే నియోజకవర్గ ఇన్చార్జి నాయకుల బలం బాగా ఉపయోగపడుతుంది. అయితే సదరు నియోజకవర్గ ఇన్చార్జ్ సైతం ప్రజల్లో ఎలాంటి నమ్మకం కలిగి ఉన్నారు అనే విషయం కూడా ఇక్కడ పరిగణలోకి తీసుకోవలసి వస్తుంది. కావున స్థానికేతరులు అనే విషయాన్ని ఓటర్ల మనసులో నుంచి తొలగించే విధంగా ఇతర విషయాలపై ఓటర్ల దృష్టి మళ్లించాల్సి ఉంటుంది. అయితే స్థానికుడా స్థానికేతరుడా అనే విషయం పక్కన పెట్టి పార్టీ బలాబలాల కారణంగా గెలుపు ఆధారపడి ఉంటుందని కూడా ఒక వాదన ఉంది. కావున పార్టీ అధిష్టానం ఇచ్చే మేనిఫెస్టో మొదలు, ప్రచారానికి వచ్చే బడా నేతలు.. వారు ఇచ్చే హామీలు.. ప్రతిపక్షంపై స్పందించే విమర్శలు కూడా ఓటరును సానుకూల పరుస్తాయి. అన్నింటిని మించి ఆ పార్టీలో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే లోకల్ నాన్ లోకల్ అన్న ఫీలింగ్ లేకుండా గెలిచే అవకాశం ఉందనడంలో సందేహం లేదు.

## వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి ) : జరుగుతుందని తెలిపారు.జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దం రాంమోహన్‌రెడ్డి,యాగంటి దేవస్థానం పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,టంగుటూరు సురేష్ రెడ్డి,మీరాపురం మనోహర్‌రెడ్డి,ఎంపిపి మానసవీణ,ఎంపిటిసి మహేశ్వరమ్మ,ఉపసర్పంచ్ హేమలత,బనగానపల్లె మండల వైసీపీ కన్వీనర్,మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సన్నల జనార్ధన్‌రెడ్డి,నందవరం సొసైటీ ఉపాధ్యక్షులు కుళాయిస్వామి,మాజీ ఎంపిటిసి నాగేశ్వర్,వైసీపీ నాయకులు ఈశ్వర్ నాయక్,గుండం మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్త రాజేశేఖరప్ప,కంబయ్య,రామస్వామి,గోనవరం నాగరాజు,రామాంజనేయులు, రామనాయుడు, మార్కెట్‌యార్డు కమిటీ మెంబర్ బాబన్న,బూత్ కన్వీనర్ నాగలింగప్ప,కుళాయి ఆచారి,పెద్దిరెడ్డి,వ్యవసాయ సలహా మండలి సభ్యురాలు రంగమ్మ,కె.మద్దిలేటిస్వామి, గుర్రప్ప, సంజప్ప,పాండురంగయ్య,జయరాముడువైసీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కేంద్రంలో మరొకసారి రాష్ట్రంలో ఒకసారి బిజెపి పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వాలి

**: కోడుమూరు నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ .మీసాల ప్రేమ్ కుమార్**

**కర్నూలు రూరల్ ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** భారతదేశ సుభిక్షంగా, సురక్షంగా, ఆర్థికంగా పారిశ్రామికంగా,ప్రజా సంక్షేమం మరియు దేశ సనాతన ధర్మాన్ని, సాంప్రదాయాన్ని కాపాడా లంటే కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోడీ ముచ్చటగా మూడవసారి ప్రధాని పదవిని అలంక రించాలని, అదేవిధంగా రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ ఒకసారి అధికారంలోకి రావాలనే కోరికతో కోడుమూరు నియోజకవర్గంలోని 101 గ్రామల నుండి, 101 మంది కార్యకర్తలు నియోజకవర్గ కన్వీనర్ మీసాల ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో మార్చి 1వ తారీఖున వెంకటాపురం గ్రామం నుండి శ్రీశైలమహా క్షేత్ర పాదయాత్రను ప్రారం భిస్తున్నామని నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలి పారు. ప్రపంచ దేశాలలో ప్రధాని నరేంద్ర మోడీ కి ఎంతో గౌరవంగా చూస్తున్నాయని, దానికి కారణం కరోనా లాంటి కష్ట సమయాలలో దేశ ప్రజలందరికీ కరోనా ఎదుర్కొనే వ్యాక్సిన్ ను ఉచితంగా దేశ ప్రజలందరికీ అందజేశాడని, అంతేకాకుండా కరోనా కష్టకాలం నుండి ఉచిత బియ్యం కేంద్రం నుండి రాష్ట్రాలకు పంపిణీ చేస్తున్నారని, భారత దేశ శత్రు దేశాలు భారతదేశం వైపు కన్నెత్తి చూడాలంటేనే భయపడే విధంగా దేశ భద్రత వ్యవస్థను ప్రధాని మోడీ తయారు చేశాడని మీసాల ప్రేమ్ కుమార్ అన్నారు.



## ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ఐక్యంగా ఉద్యమించాలి



**ఆత్మకూరు ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** ఏబిసిడి వర్గీకరణకు మాలలు అందరు ఐక్యంగా ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు నాయకులు మల్లె ఎలిషా, న్యాయవాదులు పాతకోట బాస్కర్, చింతలయ్య, పాతకోట రమేష్, సగినెల రవికుమార్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏబిసిడి వర్గీకరణకు మద్దతు తెలుపుతూ మాలలను, మాదిగలను సోదర బావంతో కలిసిమెలసి ఉన్న మద్య వర్గీకరణ మాలలందరు కలసి రాజకీయ పార్టీల నేతలకు బుద్ది చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్రంలో అత్యధికంగా ఓటు బ్యాంకు ఉన్న మాలలను వేరు చేసే పార్టీలకు త్వరలో జరగబోయో ఎన్నికల్లో గుణపాఠం చెప్పక తప్పదని సూచించారు. మార్చి 3వతేదిన బాపట్ల జిల్లా కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగే సింహ గర్జన కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు అబ్రహం, ఉపాధ్యాక్షులు మిద్దె చెన్నయ్య, వెలుగోడు గ్రామ సర్పంచ్ జయపాల్, ఆర్‌టిసి మాలమహానాడు నాయకుడు శీలయ్య, శివపురం మాజీ గ్రామ సర్పంచ్ పెద్ద బిచ్చలు, కొత్తపల్లి మండలం మాలమహానాడు అధ్యక్షుడు సగినెల సురేష్, సత్యాలు, చంద్రశేఖర్, చంద్రబాబు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నియోజకవర్గంలో జైమాదిగ సేవ సంఘం సేవలు



**ఆత్మకూరు ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** దేశంలో మాదిగలు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తూ ఎంతో మంది ఉపాధి అవకాశాలు విద్య, ఆర్థికం, రాజకీయంగా వెనుకబడిన నిరుద్యోగ యువతకు ఉత్సాహాంను అందించే విదంగా నేటి నుంచి రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాలలో విస్తృతంగా నూతన కమిటిలు ఎంపిక చేస్తూ వివిద కార్యక్రమాలు నిర్వహించే విదంగా జై మాదిగ సేవ సంఘం సేవలు ప్రజలోకి తీసుకొని వెళ్లే విదంగా ఉమ్మడి జిల్లాల ఇంచార్జీ సంజపోగు చిన్నస్వామి, నంద్యాల జిల్లా అధ్యక్షులు తార్లపల్లె రాజేష్‌లు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశంను నిర్వహించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ జై మాదిగ సేవ సంఘం వ్యవస్థాపకులు బెంజిమెన్ ఆదేశాల మేరకు నేటి నుంచి శ్రీశైలం నియోజకవర్గంలో విస్తృతంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్రంలో మాదిగలు అన్ని రంగాలలో ఆర్థికంగా బలోపేతం అవుతూ రాజకీయంగా ఉపాధి ఆర్థికంగా ముందుకు వెళ్లే విదంగా ఓ ప్రణాళికను సిద్ధం చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక ఎంతో మంది యువతి, యువకులు ఇళ్ళకే పరిమితమైయ్యారని గుర్తు చేశారు. నేటి సమాజంలో వెనుకబడిన మాదిగ జాతి బలోపేతానికి కృషి చేసే విదంగా ముందుకు వెళ్లడమే జై మాదిగ సేవ సంఘం ఆశయమని వివరించారు. సామాజికంగా చైతన్య పరిచే విదంగా మాదిగ కాలనీలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తూ త్వరలో జరగబోయో ఎన్నికల్లో జై మాదిగ సత్తా ఏమిటో చూపిస్తామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు ఎన్నికల మేనిఫెస్టోలో మాదిగల హక్కుల సాధనకు కృషి చేసే పాలకులకు తమ సంఘం మద్దతు తెలుపుతుందని వివరించారు. మద్దతు ఇవ్వని రాజకీయ పార్టీలను భూస్థాపితం చేసే విదంగా జై మాదిగ సేవ సంఘం పోరాటాలకు సిద్దంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏసేపోగు రాజు, సలహాదారుడు మండె పోగు శ్రీను, కర్నూలు జిల్లా అధ్యక్షులు కాటేపోగు రామకృష్ణ, లక్ష్మయ్య, శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షులు దేవరకొండ రమేష్, నియోజకవర్గ ఇంచార్జీ కల్ల రాముడు, అధికార ప్రతినిధి మారెల వెంకట్, ఆత్మకూరు మండల అధ్యక్షులు దర్శనం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌కు దరఖాస్తు




**చాగలమర్రి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** మండలంలోని రాంపల్లె గ్రామానికి చెందిన కాటసాని రఘునాథరెడ్డి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసేందుకు విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కాటసాని రఘునాథరెడ్డి భూమా కుటుంబం వెంట నడిచి మండల అధ్యక్షులుగా,గ్రామ సర్పంచ్‌గా,సింగిల్‌విండో అధ్యక్షులుగా,పలు మార్లు తన అనుచరులను గ్రామ సర్పంచ్‌గా గెలిపించుకోవడం జరిగింది.ఈయన 2019 సార్వత్రిక ఎన్నికల తరువాత ఆ కుటుంబంతో విభేదించి గంగుల కుటుంబం వెంట నడిచారు.కొన్ని కారణాల వల్ల మౌనంగా ఉన్న రఘునాథరెడ్డి మంగళవారం విజయవాడ కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఆయన ఫోన్‌లైన్‌లో తెలిపారు.

## ఆలూరు టిడిపి టికెట్టు కోట్ల సుజాతమ్మకే..!

**:- టిడిపి కార్యకర్తలు ఎవ్వరు కూడా అధైర్య పడకండి..**

**:- అందరు కలిసికట్లుగా పనిచేసి 2024ఎన్నికల్లో ఆలూరు గడ్డపై టిడిపి జెండాను ఎగురవేద్దాం..**




**హొళగుంద,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం నుండి టిడిపి టికెట్టు కోట్ల సుజాతమ్మకే వస్తుందని టిడిపి కార్యకర్తలు ఎవ్వరు కూడా అధైర్య పడొద్దని టిడిపి మండల కన్వినర్ డాక్టర్ తిప్పయ్య,మండల సీనియర్ నాయకుడు సిహెచ్ శేషగిరి,యువనేత విష్ణువర్ధన్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం హొళగుందలోని తేరుబజార్‌లో స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024ఎన్నికల్లో టిడిపి పార్టీ రాష్ట్రంలో విజయం సాధిస్తుందని అలాగే ఆలూరు నియోజకవర్గంలో కోట్ల సుజాతమ్మ అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధిస్తుందన్నారు. ఎవరెవరో వచ్చి టికెట్ నాకే అని దుష్ప్రచారం చేస్తూ బాణాసంచా పేల్చితే పార్టీ కార్యకర్తలు ఎవ్వరు కూడా నమ్మవద్దు, అధైర్య పడొద్దని అన్నారు. ఈసారి తెదేపా టికెట్టు కోట్ల సుజాతమ్మకేనని అన్నారు. తెదేపా మినీ మేనిఫెస్టోను కార్యకర్తలు తమ తమ పరిధిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లఉ చదివితే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15వేలు,ఆడబిడ్డ నిధి కింద 18సం॥లు దాటిన ప్రతి మహిళకు రూ.1500లు,దీపం పథకం కింద ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితం,ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు,రైతులకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సహాయం,యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో జగనన్న రాక్షస పాలనను తరిమివేద్దామన్నారు. కార్యకర్తలు గ్రూపులు వీడి కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు రామలింగారెడ్డి,ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదాం,తిమ్మారెడ్డి,కాకి సీతయ్య,కాలింగ ప్రసాద్,ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్,లద్దె ఆదెప్ప,నెరణికి మల్లి,సీతయ్య,నల్లారెడ్డి,గజ్జహళ్లి నబీరసూల్, పూజారి,యువనేత మోయిన్,మల్లికార్జున,దిద్ది తిక్కస్వామి,ఐటిడిపి హనుమంతు,రారావి సిద్దు,తుంబళం గాదిలింగ,వందవాగిలి శేషప్ప,కోట్ల అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి



**హొళగుంద,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని 1వ వార్డు నందు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌కు మంగళవారం స్థానిక కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ డ్రైనేజీ కాలువలు నిండి నీరు రోడ్డు మీద పారుతున్నాయని దీంతో దుర్వాసన వెదజల్లి దోమలు,కీటకాలు పుడుతున్నాయన్నారు. పలుమార్లు సమస్యను పరిష్కరించాలని కోరినా ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. అలాగే అదే కాలనీలో పైప్‌లైన్ పగిలి గత మూడు నెలల నుండి నీరు లీకై వృధాగా పోతున్నా పట్టించుకునేనాథుడే కరువయ్యారన్నారు. తక్షణమే వార్డులోని డ్రైనేజీ,తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బసవరాజు,తిప్పేష్,మాంకాళమ్మ,కవిత, శారదమ్మ,మహాలక్ష్మి, బసవ,మంజునాథ్,సురేష్,సిద్దప్ప,రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త;** మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.రమేష్‌నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎస్టీయూ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులపై ప్రభుత్వ మొండి వైఖరిని ఖండించారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం వ్యవమరిస్తున్న తీరు సరికాదన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి నాన్చుడు ధోరణి వ్యవహరిస్తుందని, జిల్లా పరిషత్, ప్రభుత్వ యాజమాన్య బదిలీలు, పదోన్నతులు 2021 మరియు 2023 సంవత్సరంలో జరిగిందన్నారు. మున్సిపల్ పాఠవాలలో జీవోనంబర్ 117ను కొనసాగించి, మున్సిపల్ ఉపాధ్యాయుల పోస్టులను హేతుబద్ధీకరణ జరపాలన్నారు. జెడ్పీ, ప్రభుత్వ ఉపాధ్యాయులు పొందిన అన్ని సౌకర్యాలను మున్సిపల్ ఉపాధ్యాయులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.భీమరాజ్, రాష్ట్ర కౌన్సిలర్ లోక్యానాయక్, పట్టణ ఆర్థిక కార్యదర్శి డి.జంబలయ్య, ప్రహ్లాద, మారయ్య, వీరేష్, భాస్కర్ ఆచారి, గంగానాయక్, వెంకటరామిరెడ్డి, శ్రీరాములు, నిరంజన్‌రెడ్డి, నాగేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల పంపిణీ



**చాగలమర్రి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** స్థానిక గుంత పాలెం వీధిలో జరుగుతున్న ఫోర్‌లైన్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు రియాజ్,ఇమాంబాషా, సర్ఫరాజ్,గఫార్‌లు మాట్లాడుతూ విజేతలైన జట్లకు మొదటి బహుమతి రూ.20వేల కొలిమి బ్రదర్స్ ,రెండవ బహుమతి రూ.10వేలు ఎం.బి ఎలక్ట్రానిక్స్ యజమానులు ఇర్షాద్,తాసీమ్,మూడవ బహుమతి రూ.7వేలు సోను,సిరాజ్,నాల్గవ బహుమతి రూ.4వేలు ఆకుల ఇర్షాద్,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎన్.గౌస్,బి.గౌస్‌లు రూ.3వేలు అందించడం జరిగిందని వారు తెలిపారు.ఈ బహుమతులను కొలిమి షరీఫ్,హాజీమొహిద్దీన్,కొలిమి బ్రదర్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీడీ దాదాపీర్,నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## పసిహృదయం వైద్యసేవలకు స్పందించిన వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి

**--దేవుడు ఎక్కడో లేడు మన మధ్యలోనే ఉన్నాడన్నది చాటి చెప్పిన మానవతా హృదయాలు..**



**వెల్దుర్తి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :** అంతుచిక్కని వ్యాధితో అల్లాడుతున్న పసిహృదయం అని వార్త పత్రికలో వచ్చిన శీర్షికను చదివి బాధిత కుటుం బస భ్యులకు వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం తన వంతుగా రూ.10వేల రుపాయలు అందించి మానవత్వం చాటుకున్నాడు.వెల్దుర్తి పట్టణానికి చెందిన మోటర్‌బైక్ మెకానిక్ అల్తాఫ్,సునీతల రెండో సంతానమైన 3నెలల చిన్నారి ఇర్ఫాన్‌కు గుండెకు చిల్లు,రక్తస్రావం(తలసేమియా) లక్షణాలతో వ్యాధి రావడంతో వైద్యసేవలకై తనకున్న బైక్‌ను అమ్మి కర్నూలు నగరంలోని ప్రభుత్వ,ప్రైవేట్ వైద్యశాలల్లో వైద్యసేవలు చేయిస్తున్నాడు.వైద్యపరీక్షలకే దాదాపుగా ఇప్పటి వరకు రూ.76వేల రుపాయల వరకు అయినట్లు ఆ చిన్నారి కుటుంబసభ్యులు తెలిపారు.ఎస్సై తన కుమారుడు నీతూ పుట్టినరోజు వేడుకల సందర్భంగా అనవసరమైన ఖర్చు చేయకుండా చిన్నారి వైద్యానికి ఇలా ఆర్థికసహాయం ఆ కుటుంబానికి అందించడంతో పలువురు ఎస్సైను అభినందించారు.అదేవిధంగా హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరిసింహానాయుడు ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు శ్రీకాంత్,బిజెపి నాయకులు రామానాయుడు,నాగమద్దిలేటిలు సేకరించిన రూ.2వేల రుపాయలను ఎస్సై చేతుల మీదుగా చిన్నారి కుటుంబసభ్యులకు అందించారు.దీంతో దేవుడు ఎక్కడో లేడు మన మధ్యలోనే ఉన్నాడని మానవతా హృదయాలు చాటి చెప్పాయి.ఆ చిన్నారి వైద్యానికి ఇలాగే మనమంతా తమ వంతుగా స్పందించి సహకరించాలని కోరుకుందాం.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖరరెడ్డి,పోలీస్ సిబ్బంది,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ సభ్యులు శ్రీకాంత్,బిజెపి నాయకులు రామానాయుడు,నాగమద్దిలేటి,ఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను మభ్య పెడుతున్న వైకాపా ప్రభుత్వం




**ఆదోని రూరల్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వంలో విద్యార్థులకు ఎలాంటి మేలు జరగలేదని కేవలం ప్రచార ఆర్భాటాలకు అపద్దపు ప్రచారాలకు పరిమితం అవుతూ విద్యార్థులను మభ్య పెడుతున్నారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, అధికార ప్రతినిధి బోయ తేజలు అన్నారు. మంగళవారం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు బెస్త జయసూర్య,బల్లేకల్లు సూర్యల అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4ఏళ్ల క్రితం ఐటిఐ కళాశాల పూర్తి అయినప్పటికీ టిడిపికి మైనార్టీల్లో పేరు వస్తుందన్న అక్కసుతో నేటికీ మైనార్టీ ఐటిఐ కళాశాల నిరుపయోగకరంగా మార్చి టీచింగ్, నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ మరియు 100బెడ్ హాస్టల్ సదుపాయాలు కల్పించలేక ఐటిఐ కళాశాల శిథిలావస్థకు చేర్చారన్నారు. వైసిపి అనుబంధ విద్యార్థి విభాగం వారు సిద్ధమా అంటూ సవాల్ విసురుతున్నారని దేనికి సిద్ధమో అని అన్నారు. బహిరంగ చర్చకు మేము సిద్ధం..సమయం,స్థలం మీరే చెప్పాలని సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నూర్,విష్ణు,నవీన్,హేమంత్,రాజు,సుధీర్,తాహేర్ తదితరులున్నారు.

## నేటి బాలికలే రేపటి మహిళలు

### -కౌమార బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి




**నంద్యాల విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** నేటి బాలికలే రేపటి మహిళలని పోషకాహార విలువల ప్రాధాన్యత గురించి రక్తహీనత వంటి విషయాల గురించి కౌమార బాలికల్లో వచ్చే సమస్యల పట్ల వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రముఖ మానసిక వైద్యనిపుణురాలు డా.అరిఫా బాను పేర్కొన్నారు. మంగళవారం ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ అధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించారు. గిరిజన బాలికల విద్యార్థుల్లో అధ్యక్షురాలు డా.నెరవాటి అరుణకుమారి, డా. వసుధారాణి, డా.లక్ష్మీసౌజన్య, డా.నాగమణిల అధ్వర్యంలో వైద్యసదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యుక్త వయసులో కలిగే ఆకర్షణల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆత్మవిశ్వాసంతో మానసిక ఒత్తిడి అధిగమించి జీవితంలో రాణించాలని ఆత్మనూన్యతకు లోనుకారాదని పేర్కొన్నారు. పోషకాహార విలువల ప్రాముఖ్యతను వివరించారు. వారిని వైద్యులు పరీక్షించారు. కార్యక్రమంలో డాక్టర్లు సరితా, సుష్మా, పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై బైండోవర్ కేసులు తొలగించాలి-ఎస్టీయు



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లాలో 2022 పదవతరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా మాల్‌ప్రాక్టిస్ కారణంగా జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంల అంకిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉపాధ్యాయులపై బైండోవర్ కేసులు ఉపసంహారించుకోవాలని ఎస్టీయు నాయకులు మౌలాలి, అజామ్ బేగ్‌లు కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం జరిగిన పరీక్షల్లో మాల్‌ప్రాక్టిస్‌కారణంగా సస్పెండ్ కాబడిన ఉపాధ్యాయులను పరీక్షల సమయంలో పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అవమానం చేయకుండా కేసులను ఉపసంహారించాలని వారు కోరారు. పోలీస్‌శాఖ వారు తరచు ఉపాధ్యాయులకు ఫోన్‌చేసి మీపై బైండోవర్ కేసులున్నాయని మీరు పోలీస్‌స్టేషన్‌కు రావాలని తెలియజేయడం వారు వారి కుటుంబ సభ్యులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత పోలీస్ అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని వారిని స్టేషన్‌కు పిలిపించకుండా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మూడు విప్లవ పార్టీల ఐక్య మహాసభను జయప్రదం చేయండి



**నందికొట్కూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మతతత్వ బి.జె.పి.ఆర్.ఎస్.ఎస్, సంఘపరివార్ జై భజరంగదళ్ లాంటి ఫాసిస్టు శక్తులను ఓడించడానికి భారత దేశ వ్యాప్తంగా ఉన్న మూడు విప్లవ పార్టీలు సిపిఐ(యం.యల్),ప్రజాపంథా సిపిఐ (యం.యల్), ఆర్ఐ పిసిసి సిపిఐ(యం.యల్) పార్టీలు ఐక్యమై సిపిఐ(యం.యల్),మాస్‌లైన్ (ప్రజాపంథా)విప్లవ పార్టీగా తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో మార్చి 3వ తేదీన యూనిటి మహాసభద్వారా ఆవిర్భవిస్తుందని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వేల్పుల అర్లప్ప ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు యస్.రమేష్, తిరుపాలు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మహాసభ పోస్టర్లను విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే రైతన్నల డిమాండ్లను వెంటనే పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మనోహార్, చెన్నయ్య, మాభాషా పాల్గొన్నారు.

## రైతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం



**సింగరాజనహళ్ళి(మంత్రాలయం), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగరాజనహళ్ళి గ్రామానికి చెందిన తగరం ఈరన్న అనేరైతు(స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మెన్) అలాగే గ్రామానికి ఆనుకొని ఉన్న నాగలాపురం గ్రామానికి చెందిన రైతులు బోయ పెద్దరంగన్న,పింజరి మస్తాన్‌సాబ్ అనే ముగ్గురు రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన మిరప పంటను విక్రయించడానికి కర్ణాటకలోని బ్యాడిగి ప్రాంతానికి వెళుతూ టెంపో బోల్తాపడి మృతి చెందిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఇందులో భాగంగా మృతి చెందిన రైతు కుటుంబాలను వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు .మృతి చెందిన రైతుల పిల్లలను,కుటుంబ సభ్యులను ఓదార్చారు.రైతుల మృత దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అధైర్యపడాల్సిన అవసరం లేదని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఒక్కోరైతు కుటుంబ సభ్యులకు రూ.20,000 చొప్పున మొత్తం రూ.60,000 ఆర్థిక సహాయం చేశారు.తగరం ఈరన్న పిల్లలను ప్రభుత్వం తరుపున చదివించడానికి అవసరమైన ఏర్పాటు చేస్తామని ప్రదీప్‌రెడ్డి హామీ ఇచ్చారు. అదేవిధంగా టిడిపి నియోజకవర్గ నాయకులు నల్లగౌను రాఘవేంద్రరెడ్డి కూడా ముగ్గురు రైతు కుటుంబాలను పరామర్శించి ,మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ముగ్గురు రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు.వీరివెంట గ్రామ సర్పంచ్ మధుసుదన్‌రెడ్డి,వెంకటోరెడ్డి, పురుషోత్తంరెడ్డి,పంచాయితీ కార్యదర్శి స్వామినాథం,పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించండి

**మంత్రాలయం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోసిగి,పెద్దకడబూరు మండలాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదిక తయారు చేయాలని ఆర్ఓ మురళి అన్నారు.మంగళవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో సెక్టోరల్ అధికారులు,పోలీసు అధికారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏఏ కేంద్రాల్లో రీపోల్ జరిగింది,ఓటింగ్‌శాతం ఎంత నమోదయ్యింది తదితర అంశాలను గ్రామ పెద్దలతో చర్చించాలన్నారు.ఓటింగ్ శాతం తక్కువ నమోదుకు గల కారణాలను తెలుసుకోవాలన్నారు.ప్రలోభాలకు గురిచేశారా,బెదిరింపులకు పాల్పడ్డారా,లేక నగదు అందించి ఓటు వేయకుండా నిలువరించారా తదితర వివరాలు సేకరించాలన్నారు. సిఐ, ఎస్ఐలు డిటిలు శశిశేఖర్,రుద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జల జీవన్ మిషన్ పనులపై అవగాహన సదస్సు

**ఎమ్మిగనూరు ,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** గ్రామాల్లో జల జీవన్ మిషన్ పనులు కమ్యూనిటీ కాంట్రాక్టు పద్ధతిలో గ్రామ జల సంఘాల ద్వారా అమలు చేస్తున్నామని, గ్రామ జల సంఘం సభ్యులకు కోటేకల్ గ్రామ సచివాలయం నందు గ్రామ జల సంఘం సభ్యులకు ఆర్‌డబ్ల్యుఎస్అండ్‌ఎస్ఏఈఈ ప్రేమ్ కుమార్ అధ్వర్యంలో అవగాహన కల్పించారు. అంతేకాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం నోడల్ ఏజెన్సీగా ఉంటుందన్నారు. ఈ సమావేశానికి జల జీవన్ మిషన్ జిల్లా ఐఈసి కో-ఆర్డినేటర్ లక్ష్మినారాయణ హజరై గ్రామ జల సంఘం సభ్యులకు కమ్యూనిటీ కాంట్రాక్ట్ విధానంలో భాగంగా గ్రామ జల సంఘాలు ఏర్పాటు చేయడం, జల సంఘం పేరు మీద బ్యాంకు ఖాతా ఏర్పాటు చేసుకోవాలని, అనంతరం వర్క్ అంచనా వేసుకొని, గ్రామ జల సంఘం



మరియు గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం మధ్య ఒప్పందం చేసుకొని పనులు చేసేలా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జాలవాడి లక్ష్మి, సర్పంచ్ సుభద్ర, పంచాయితీ సెక్రటరీ ఉదయ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామైఖ్యా సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంజామల్లో అబివృద్ది పనుల ప్రారంబానికి ఎంఎల్ఏ కాటసాని



**సంజామల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** బనానపల్లె శాసన సభ్యులు కాటసాని.రామిరెడ్డి నేడు మండల కేంద్రమై వివిద అబివృద్ది కార్యక్రమాలను ప్రారంబించనున్నట్లు వైసిపి పార్టి రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్‌రెడ్డి చెప్పారు. మండల కేంద్రములో చేపట్టిన సచివాలయ భవనము, రైతు భరోసా కేంద్రము ఎట వర్‌హెట్ ట్యాంకు, సిసిరోడ్లను అయన సాయంత్రము 4గంటలకు ప్రారం బించ నున్నట్టు వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండ సూర్యప్రకాశ్‌రెడ్డి చెప్పారు.

## శనగలు కొనుగోలు రైతులు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోండి




**నంద్యాల, హాస్పటల్ 27, ప్రభాతవార్త :** రబీ సీజనులో రైతులు పండించిన శనగలను మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అయా రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా జాయింట్ కల్టెక్టరు రాహుల్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈ 2023-2024 సంవత్సరములో రైతులు రబీలో శనగ పంటను సాగు చేశారు. ఈ పంటను ప్రభుత్వం మద్దత్తు ధర క్వింటాలుకు రూ 5440 నిర్ణయించి కొనుగోలు చేస్తున్నది చెప్పారు. ఈక్రాప్ చేసిన రైతులు అయా రైతు భరోసా కేంద్రాల్లో ఈ కెవైసిచేయించుకుని సమీపములోని రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకోవాలని అయన కోరారు.

## చిత్తశుద్ది ఉంటే మా పథకాలకు మా పేర్లు పెట్టండి



**నంద్యాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రాన్ని పాలించే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి చిత్తశుద్ది ఉంటే మా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిదులకు వారి పేర్లు పెట్టుకుంటు మా పథకాలకు వారి రంగులు వేయడము మానుకుని మా పథకాలను మా పేర్లే పెట్టాలని నంద్యాల బిజెపి పార్టి అసెంబ్లీ కన్వినరు అబిరుచి మధు అన్నారు. ప్రజా పోరు యాత్రలో బాగంగా మంగళవారము పట్టణంలోని దేవనగరు, వెంకటాచలం కాలనీల్లో పర్యటించారు. ఈసందర్భము అక్కడ అయనకు ఘన స్వాగతము పలికారు. అడుగడుగున పూల వర్షముతో కురిపించారు. అనంతరము అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎపికి వేల కోట్లు విడదుల చేస్తే ఇక్కడున్న ముఖ్యమంత్రి వాటిని అయనకు నొచ్చిన పథకాలను ఏర్పాటు చేసుకుంటె నిదలను దుర్వినియోగము చేస్తున్నారని అరోపించారు. అసలు వారికి చిత్త శుద్ది ఉంటే మా ప్రభుత్వం విడుదల చేస్తున్న నిదలకు మా పేర్లు పొట్టాలన్నారు. రాష్ట్రంలో రౌడి రాజ్యము కొనసాగుతుందన్నారు. ఎవరైన ఎదురు తిరిగితే, ప్రతిపక్షం, చివరకు పాత్రికేయులైన సరే వారిపై కేసులు పెట్టి జైల్లకు పంపుతున్నారని చెప్పారు. ఇక్కడున్న శిల్పా కుటుంబము నిత్యవము కబ్జాలు, తమ వ్యాపారమునకు అడ్డు వచ్చిన వారిని పోలీసులను రంగ ప్రవేశము చేయించి పబ్బము గడుపుకుంటున్నారని చెప్పారు. గతంలో ఎంతో మందిని అదరించారు మా పార్టి నాకు ఒక్క సారి అవకాశము ఇవ్వండి మళ్లి కేంద్రములో రాబోయేది మోడీ ప్రభుత్వం అక్కడి నిదులు తెప్పించి నంద్యాల రూపు రేఖలు మారుస్తానని చెప్పారు.ఈకార్యక్రమంలో బసవరాజు, నిమ్మకాయలసుదాకరు, లక్ష్మిరెడ్డి ఉపేంద్రరెడ్డి చెన్నమ్మ, బలరాం,చంద్రశేఖరు,హసినాలు పాల్గొన్నారు.

## విద్యార్థులకుల నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య సుధీర్ ప్రేమ్ కుమార్ అధికారులకు సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పురుషుల, మహిళల వసతి గృహాలను ఆయన మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెస్ బిల్లులు విద్యార్థులకు అందుబాటులో ఉండేట్లుగా చూస్తునే నాణ్యతతో కూడిన పదార్థాలను వినియోగించాలని సూచించారు. అనంతరం వర్శిటీ లైఫ్ సైన్స్ విభాగాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల, అధ్యాపకుల హాజరు పరిశీలించి తరగతులు జరుగుతున్న విధానాన్ని గమనించారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడ సమయపాలన పాటించి పాఠ్యాంశాలు సకాలంలో పూర్తియ్యేలా చూడాలన్నారు. వర్శిటిలో గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని విస్తృతం చేసుకోవాలన్నారు. త్వరలో ప్రారంభమయ్యే మొదటి సెమిస్టర్ పరీక్షలకు విద్యార్థులంతా శ్రద్ధగా తయారు కావాలన్నారు.

## అవినీతి అక్రమాలపై తగు చర్యలు తీసుకోవాలి..సిపిఐ



**ఎమ్మిగనూరు ,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌కు ప్రత్యేక స్థానం ఉందని, వేరుశనగ ఉత్పత్తుల కొనుగోలుకు పెట్టింది పేరని, అలాంటి గుర్తింపు ఉన్న వ్యవసాయ మార్కెట్‌లో కమిషన్ ఏజెంట్లు, దళారి వ్యవస్థ నేడు అవినీతి, అక్రమాలతో వారి వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయలుగా వర్ధిల్లుతూ రైతులను నిలువునా దోపిడి చేస్తున్నారని అలాంటి దోపిడిపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ అధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్‌కు తనిఖీ కోసం వచ్చిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెట్ అధికారి శ్రీకాంత్ రెడ్డికి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈకార్యక్రమంలో నాయకుఉల జి,రంగన్న, భాస్కర్ యాదవ్, వీరేష్, మల్లికార్జున గౌడ్, సుంకన్న, చంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మస్తాన్‌వలి స్వామి ఉరుసు ఉత్సవాలు



**దేవనకొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో వెలసిన హజరత్ దివానే మస్తాన్ వలి స్వామి ఉరుసు ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం అవుతున్నట్లు గ్రామపెద్దలు,నిర్వాహకులు మంగళవారం విలేకర్లకు తెలిపారు. నేడు బుధవారం స్వామి వారి గంధం,29న గురువారం ఉరుసు,మార్చి 1న శుక్రవారం జియారత్ వంటి కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలియజేశారు. మస్తాన్‌వలి స్వామి ఉరుసు ఉత్సవాలలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని కోరారు.

## ప్రతి కుటుంబం ఉపాధి పనులు ఉపయోగించుకోవాలి



**దేవనకొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఉపాధి పనులను ఉపయోగించుకోవాలని డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కరివేముల,పాలకుర్తి గ్రామాల్లో జరుగుతున్న ఫీడర్ చానల్ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేతనదారులతో మాట్లాడుతూ హార్టికల్చర్ కింద ఇస్తున్న పండ్ల తోటను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి కుటుంబం 100రోజుల పనిని సద్వినియోగం చేసుకోవడం వలన ఉన్నత కార్యక్రమం ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిడి పక్కీరప్ప,ఏపిఓ కృష్ణమూర్తి,టిఏలు పాల్గొన్నారు.

## పెరిగిన గూడూరు నగర పంచాయతీ ఆదాయం

**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** గూడూరు నగర పంచాయతీ వేలం పాటలు మంగళవారం కమీషనర్ దివాకర్‌రెడ్డి సమక్షంలో జరిగాయి. ఈ సమావేశానికి నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన పంచాయతీ వేలం పాటలో ముందుగా జరిగిన దిన కూరగాయాల మార్కెట్ పదిలక్షల నలభైవేల రూపాయలకు గూడూరు పట్టణంకు చెందిన వి.ఆదామ్‌కు దక్కింది. అయితే గత ఏడాది ఇదే మార్కెట్ ధర కంటే రెండు లక్షల 19వేల రూపాయల ఆదాయం సమకూరింది. అయితే మిగిలిన వారపు సంత మార్కెట్‌లలోని పెద్ద కమేలా,చిన్న కమేలాలకు వేలం పాటలు పాడేందుకు ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో వీటిని ఈ నెల 29వ తేదికి వాయితా వేశారు. ఈ కార్యక్రమంలో నగప పంచాయతీ కార్యాలయం సినియర్ అసిస్టెంట్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో సమస్యల పై పోరాడుదాం




**బేతంచెర్ల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యల పై పోరాడుదామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్నా ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతి సందర్భంగా స్థానిక పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాల నందు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ దేశ బానిసత్వ విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ అని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి మహనీయులను పట్టించుకున్న పాపానపోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిరణ్,ప్రదీప్,విశ్వనాథ్, విజయ్ ,రహంతుల్లా,ఇద్రూస్,రంజిత్,కార్తీక్,కేశవ,అనిల్ తదితరులు ఉన్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే దేవుడు తిమ్మప్పస్వామి

**మద్దికెర, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యడవలి గ్రామంలో వెలసిన తిమ్మప్ప స్వామి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా వెలుగొందుతున్నాడు. ఈ నెల 29న తిమ్మప్ప స్వామి ఉరుసు 8వ రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29న తిమ్మప్ప స్వామికి ఉదయం ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహిస్తారన్నారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం,సాయంత్రం స్వామి వారిని రథోత్సవంపై కూర్చోబెట్టి ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరునాల సందర్భంగా గ్రామంలో పెద్దఎత్తున భజన,బండలాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎవరైనా పాల్గొనేలా భజన పోటీలు,బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. భజన,బండలాగుడు పోటీల్లో పాల్గొనే వారు రూ.400లు రుసుం చెల్లించి పాల్గొనాలన్నారు. భజన పోటీల్లో గెలుపొందిన వారికి 1వ



బహుమతిరూ.20వేలు,2వ బహుమతి రూ.15వేలు,3వ బహుమతి రూ.10వేలు,4వ బహుమతి రూ.8వేలు,5వ బహుమతి రూ.6వేలు,6వ బహుమతి రూ.5వేలు అందిస్తారన్నారు. బండలాగుడు పోటీలు మార్చి 1వ తేదీన శుక్రవారం 8.45గంటలకు ప్రారంభిస్తారన్నారు. పోటీల్లో పాల్గొనే వారు మార్చి 1న గ్రామానికి చేరుకోవాలని గ్రామపెద్దలు తెలిపారు. బండలాగుడు పోటీల్లో గెలుపొందిన వారికి 1వ బహుమతి రూ.40వేలు,2వ బహుమతి 35వేలు,3వ బహుమతి రూ.30వేలు,4వ బహుమతి రూ.20వేలు,5వ బహుమతి రూ.15వేలు,6వ బహుమతి 16తులాల వెండి,7వ బహుమతి రూ.10వేలు,8వ బహుమతి రూ.8వేలు,9వ బహుమతి రూ.6వేలు,10వ బహుమతి రూ.5వేలు అందిస్తామన్నారు. భక్తాదులు అధిక సంఖ్యలో రథోత్సవానికి పాల్గొనాలని ఆలయ కమిటీ నిర్వాహకులు,గ్రామస్తులు కోరారు.

## జగన్ కుట్రలు,కుతంత్రాలను తిప్పికొట్టాలి

### :-అధికార పార్టీపై వైసిపి శ్రేణులే అసంతృప్తిగా ఉన్నారు

### :-టిడిపి నియోజకవర్గ నాయకులు రాఘవేంద్రరెడ్డి



**మాధవరం(మంత్రాలయం), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసే కుట్రలు,కుతంత్రాలను ప్రతి టిడిపి కార్యకర్త తిప్పికొట్టాలని కెడిసిసి మాజీ ఛైర్మెన్ రామిరెడ్డి తనయులు,టిడిపి నియోజకవర్గ నాయకులు రాఘవేంద్రరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మాధవరంలో ఉన్న తమ నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీపై అధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్ళ కాలంలో అధికార పార్టీ నాయకులు రాష్ట్రాన్ని ఎలా దోచుకున్నారో కళ్ళారా చూశామన్నారు.వాట్సప్,ఇన్‌స్టా,ఫేస్‌బుక్‌లలో పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తున్నట్లు తెలిపారు.జగన్‌ను ఓడించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.జగన్ పాలనపై వైసిపి శ్రేణులే అసంతృప్తిగా ఉన్నారన్నారు.ఎన్నికల్లో జగన్ నమ్ముకున్న దౌర్జన్యాలు,అక్రమాలు,దొంగ ఓట్లు,డబ్బును టిడిపి కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు.కాబట్టి టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అన్నింటికీ సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చూడి ఉలిగయ్య,ముత్తురెడ్డి,పల్లెపాడు రామిరెడ్డి,మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్‌ఎక్స్‌పో




**నందికొట్కూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సంధర్భంగా సైన్స్ విభాగం అధ్వర్యంలో సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్. సునీత ప్రారంభించారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగం వారు సుగంధ ద్రవ్యాలు, పోపు దినుసులు ప్రదర్శించారు. ప్రతి ఇంటి వంట గది ఔషధ నిధి ఇందులో వుండే సుగంధ ద్రవ్యాలు పోపు దినుసులు ప్రధానంగా కాశ్మీరు వెల్లుల్లి, తెల్లఆవాలు, జాపత్రి, జాజికాయ అన్ని రకాల దినుసులు ప్రదర్శించి వాటి ఔషధ విలువ గురించి వివరించారు.భౌతిక శాస్త్రవిభాగం వారు కాంతి నిక్షేపం,న్యూటాన్ వలయాలు, సోలార్ సెల్సు,లేజర్ కాంతి అవి పనిచేయు సూత్రాలన వివరించారు. రసాయన శాస్త్ర విభాగంవారు బయోడీజిల్ తయారీ విధానాన్ని ప్రదర్శించారు. మొక్కల విత్తనాల నుండి నూనెను తీసి కొద్దిగా ఆల్కహాల్ కలిపిబయోడీజిల్ తయారీ దానిని వాహనాలలో ఉపయోగిస్తే వాతావరణ కాలుష్యం, విషవాయువ్యాలు వెలువడవని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## పాలమర్రి సచివాలయంలో జగనన్న ఆరోగ్యసురక్షకార్యక్రమం



**పగిడ్యాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్యసురక్ష - రెండవ విడత పగిడ్యాల మండలం పాలమర్రి గ్రామ సచివాలయం సమీపంలోని పాఠశాలలో మంగళవారం మెడికల్ క్యాంపు డాక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. శాంతిరామ్ ఆసుపత్రి ప్రముఖవైద్యులు డాక్టర్ అజయ్ కుమార్,స్త్రీవ్యాధినిపుణురాలు డాక్టర్ అనితలు 600మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇద్దరికి చికిత్సనిమిత్తం రెఫర్ చేశారు. 71మందికి కంటికి సంబంధించిన పరీక్షలు, 120మందికి ల్యాబ్ టెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులుడాక్టర్ మోహన్, డాక్టర్ అనిల్‌కుమార్, జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాల శేషన్న, సూపరింటెండెంట్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, పగిడ్యాల, ప్రాతకోట ప్రాథమి ఆరోగ్యకేంద్రం వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ అజాద్ 93వ వర్ధంతి



**నందికొట్కూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** భరత స్వాతంత్ర పోరాట రిత్రలో ఆసువులు బాసిన ఉద్యమకారుల్లో మహనీయుడు చంద్రశేఖర్ అజాద్ 93వ వర్ధంతి సంధర్భంగా సి.పి.ఐ. నాయకులు ఘనంగా నివాళలు అర్పించారు. మంగళవారం స్థానిక జైకిసాన్ పార్కులో అజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా సిపిఐ జిల్లా నాయకులు వి.రఘురాంమూర్తి,ఏఐటియూసి జిల్లా నాయకులు సి.నాగేశ్వరరావు మాట్లాడుతు స్వాతంత్రం కోసం మహాత్మాగాంధీ ఇచ్చిన పిలుపునిచ్చిన సహాయ నిరాకరణ ఉద్యమంలో దేశ వ్యాప్తంగా నలుమూలలకు వ్యాపించే విధంగా చంద్రశేఖర్ అజాద్ కృషిచేశాడని, 1928సెప్టెంబర్‌లో భగత్‌సింగ్‌సుఖ్దేవ్ మొదలైన వారితో కలిసి అజాద్ హిందూ హిందూస్తాన్, సోషెల్ ఈజిప్ట్ రిపబ్లిక్ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటం కోసం ఆయన అనేక కార్యక్రమాలు నిర్వహించి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడని ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING TENDER**

Tenders are invited for **"Leftover Construction work of Precast Compound wall, Steel Board and Writing work on steel board at Production Center, Gooty under Area Office, NSC, Kurnool.** The Bid may be seen and downloaded from NSC website https://www.indiaseeds.com/ and e-nivida portal https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is **19.03.2024 at 02.30 P. M. and will be opened on same day at 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on NSC web-site.
F. No. Engg (Gooty-Boundary wall)/
NSC: HYD/23-24/02
DATED 26.02.2024
(A BRITTO)
REGIONAL MANAGER

# వ్యక్తిగత దూషణాలకు దిగితే వైసీపీ నాయకులు ఏమాత్రం తగ్గేదేలేదు



- అభివృద్ధి గురించి చర్చకు వైసీపీ ఎక్కడికైనా సిద్ధం
- ముస్లిం మైనార్టీల అభ్యున్నతి గురించి మాట్లాడండంటే వ్యక్తిగత దూషణాలకు పాల్పడుతున్న టీడీపీ నాయకులు
- పట్టణ ముస్లిం మైనార్టీ వైసీపీ నాయకులు

**బనగానపల్లె, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు ముస్లిం మైనార్టీ నాయకులు, వైసీపీ మైనార్టీసెల్ రా ష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహీద్ ఉసేన్, అబ్దుల్ ఫైజ్, డాక్టర్ మహమ్మద్ ఉసేన్, ఆసిఫ్, ఎవరెస్ట్ బాబు, అరాఫత్, ఖానిక్, కలాం, జైను, అష్రఫ్‌లు మంగళవారం పాత్రికేయుల సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభు త్వం కన్నా వైసీపీ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు పెద్దపీట వేయడమే కాకుండా బనగానపల్లె నియోజకవ ర్గంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి బనగానపల్లె నియో జకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తోడ్పాటు అందించడం జరిగిందని చెప్పారు. బనగానపల్లె పట్టణంలో కనివిని ఎరుగని రీతిలో ముస్లిం మైనార్టీల ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించడమే కాకుండా అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని చెప్పారు. ఎక్కడైనా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మీద తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలు చేస్తే దానికి ప్రతివిమర్శలు ఖచ్చితంగా ఉంటాయని వారు హెచ్చరించారు. ముస్లింలకు అభివృద్ధి చేయని మీ నాయకుడిని విమర్శిస్తే కొంత మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉలిక్కిపడుతు న్నారన్నారు. మూడు రోజుల క్రితం చార్‌కమాన్ మసీదు వద్ద జరిగిన టీడీపీ పార్టీకి సంబంధించిన సభలో మాట్లాడుతూ అత్తార్ జాహీద్ వల్ల వారి అన్న ఫిదాఉసేన్ చనిపోయారని విమర్శించడం జరిగిందని వారన్నారు. అయితే అత్తార్ జాహీద్ మాట్లాడుతూ బీసీ జనార్దన్‌రెడ్డి వల్ల వారి అన్న బీసీ బాలతిమ్మారెడ్డి చనిపోవడం జరిగిందని అయితే బీసీ జనార్దన్‌రెడ్డి వల్ల బీసీ బాలతిమ్మారెడ్డి చనిపోలేదంటూ ఎక్కడైనా బీసీ ప్రమాణం చేస్తారా అని సవాల్ విసిరారు. అదే జాహీద్ వల్ల ఫిదా ఉసేన్ చనిపోలేదంటూ మార్చి 1తేదిన శుక్రవారం సాయంత్రం 4గంటలకు పవిత్ర స్థలమైనటువంటి ఆస్థానం వద్ద ప్రమాణం చేయడానికి తాము సిద్దంగా ఉన్నామని మీరు ఈ ఛాలెంజ్‌ను స్వీకరిస్తారా అని సవాల్ విసిరారు. రూ. 22కోట్లతో వందపడకల ప్రభుత్వాసుపత్రి ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉంటే బనగానపల్లె పట్టణంలో అభివృద్ధి జరగలేదంటూ టీడీపీ నాయకులు కొందరు కళ్లులేని కబోదుల్లా మాట్లాడడం జరుగుతుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరోనాతో ప్రపంచం మొత్తం అతలాకుతలమైన వైసీపీ అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పకుండా రెండు సంవత్సరాల కాలం కరోనా ఉన్నప్పటికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించినటువంటి మహానాయకుడు, ప్రజానేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. అదే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కనీసం ఆంధ్ర రాష్ట్రం వైపు కూడా చూడలేకపోయాడన్న సంగతి టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరచిపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను మభ్యపెట్టడానికి బీసీ ఇంటిస్థలాలు గెలిచిన తరువాత ఇస్తానని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఎవరైనా ఎన్నికలకు ముందుకు ఇంటిస్థలాలు ఇచ్చి ఎన్నికలకు వెళితే వారికి సానుభూతి ఓట్ల అయినా పడతాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బనగానపట్ట పట్టణంలో పట్టణానికి అతి సమీపంలో వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి 3వేల మందికి ఇంటి స్థలాలు ఇస్తుంటే చూసి ఓర్వలేని బీసీ జనార్దన్‌రెడ్డి కోర్టుకు వెళ్లి అడ్డుపడిన సంగతి బనగానపల్లె ప్రజలు మరిచిపోరని తెలియజేశారు. 2024 ఎన్నికల్లో టీడీపీని భూస్థాపితం చేయడానికి ఏపీ ప్రజలు మరోసారి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

# మేనెల వరకు తాగునీటి పథకాలకు నీరు సరిపోతే ఘనమే



**గోనెగండ్ల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టు కింద తాగునీటి పథకాలను ఈ ఏడాది నీటి గండం రానుంది. దీంతో పథకాలకు నీటి సరఫరా చేసేందుకు అధికారులు తంటాలు పడుతున్నారు. ప్రస్తుతం జీడీపీలో 0.8 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. మంగళవారం నుంచి గోనెగండ్ల ఎల్లెల్సీ ఎస్కేప్ చానల్ నుంచి రోజుకు 239 క్యూసెక్కుల నీరు అధికారులు జీడీపీకి మళ్లిస్తున్నారు. మంగళవారం నుంచి ఎల్లెల్సీ ఎస్కేప్ చానల్ ద్వార పనె ్నండు రోజు పాటు రోజుకు 239 కూ ్యసెక్కుల నీరు జీడీపీకి మళ్లిస్తున్నారు. ఎల్లెల్సీ నీరులేక పోతే వేసవి ఎండలకు ప్రాజెక్టు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉండేది. దీంతో ప్రాజెక్టు కింద ఉన్న తాగునీటి పథకాలు నీరు నిలిచిపోయే ప్రమాదం ఏర్పాడి నాలుగు నియోజకవర్గాలకు తాగునీటి సమస్య తీవ్రమయ్యేంది. ప్రస్తుతం నిలువ ఉన్న నీరు ఏప్రిల్, మే నెల వరకు తాగునీటి పథాకాలను సరిపోతాయని జూన్, జూలై నెలలో తాగునీటి సమస ్య వచ్చే ప్రమాదం ఉందని ఇరిగేషన్ అధికారులు అంచనాలు వేస్తున్నారు. ఈ ఎడిది ఆశించిన మేర వర్షాలు కూడా కురియక పోవడంతో ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరలేదు. దీంతో ఈ వేసవిలో ప్రాజెక్టు కింద ఉన్న బండగట్టు (40 గ్రామాలకు తాగునీటి పథకం), డోన్, క్రిష్ణగిరి, తాగునీటి పథకాలకు నీరు విడుదల చేయాల్సి ఉంది. కర్నూలు నగరంలో తాగునీటి సమస్య రావడంతో మంగళవారం నుంచి కర్నూలు నగరంకు రోజుకు 40 క్యూసెక్కుల ప్రకారం జీడీపీ నీటిని అధికారులు విడుదల చేస్తున్నారు. అవసర సమయంలో కోడుమూరు, గూడురు, బెళగల్, తదితర ప్రాంతాలకు తాగునీటిని విడుదల చేసేందుకు ఇబ్బందిగా మారుతుందన్న సమస్య గమనించిన ఇరిగేషన్ అధికారులు ముందు జాగ్రత్త చర్యగా ఎల్లెల్సీ నీటిని ప్రాజెక్టులోకి మళ్లిస్తున్నారు. ఎల్లెల్సీ నీరు నిలువ చేసినప్పటికి మే నెల చివరి వరకు సరిపోతాయా లేదా అనే అనుమానాలను అధికారులు వ్యక్తం చేస్తాం చేస్తున్నారు. ప్రస్తుతం జీడీపీలో 0.8 టీఎంసీలు నీరు నిలువ ఉంది. వేసవి తాపం వల్ల నిలువ ఉన్న నీటిలో సగం వరకు అవిరి రూపంలో వెలతాయి కావున ఇబ్బందులు తప్పవని అధికారులు తెలుపుతున్నారు. ఈ వేసవి గడం ఎలా తప్పుతుందా అని ఇరిగేషన్ అధికారులు అలోచిస్తున్నారు. ముందస్తు వర్షాలు వస్తే తాగునీటి పథకాలకు నీటి సమస్య రాక పోవచ్చునని అధికారులు దేవుని పై భారం మోపుతున్నారు.

## కలుసిత నీరు త్రాగిన అసుపత్రి పాలైన వారిని పరామర్శించి ఫరూక్



**నంద్యాల, హస్పటల్ 27, ప్రభాతవార్త :** నంద్యాలలో కలుషిత నీరు త్రాగి అసుపత్రి పాలైన వారిని మాజీ మంత్రి యన్‌యండి ఫరూక్ పరామర్శించారు. గతరెండు రోజులుక్రితము కలుషిత నీరు త్రాగినూనెపల్లెకు చెందిని రామకృష్ణ, నాగేంద్ర వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఫరూక్ ప్రభుత్వం అసుపత్రికి వెల్లి పరామరి ్శంచారు. అక్కడ వైద్యలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు కలిసిత నీరు త్రాగడము వల్లనే ఇలా పంచాన పడ్డారని వైద్యలు ఫరూక్‌కు వివరించారు. దీనికి స్పందించిన అయన మెరుగైన వైద్యము అందించాని కోరారు.

## బిసిలంటే బ్యాక్‌వర్డుక్యాస్టు కాదు రాష్ట్రానికి బ్యాక్‌బోనులు - భూమా విఖ్యాత్‌రెడ్డి



**నంద్యాల, పిబ్రవరి 27, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర ంలో ఉన్న బిసిలంటే బ్యాక్‌వర్డు క్యాస్టు కాదని ఏకంగా రాష్ట్రానికే బ్యాక్‌బోన్‌ని తెలుగుదేశం పార్టి యువనాయకుడు భూమా జగత్‌విఖ్యాతరెడ్డి అన్నారు. మంగలవారము నంద్యాలల్లో పార్లమెంటు అద్యక్షులు మాండ్ర శివానందరెడ్డి అద్యక్షత జయహో బిసి సభ నిర్వహించారు. ఈ సదస్సుకు బనగానపల్లె అభ్యర్థి బిసి జనార్ధనరెడ్డి శ్రీశైలం అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి పాణ్యం అభ్యర్థి గైరుచరితారెడ్డి నంద్యాల అభ్యర్థి యన్‌యండి ఫరూక్‌లు హాజరు అయ్యారు. ఇందులో పాల్గొన్న యువ నాయకుడు భూమా విఖ్యాత్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు బిసిలంటే బ్యాక్‌వర్డు క్యాస్టు కిందలనే జమ కట్టుతున్నారని అన్నారు. బిసిలంటే బ్యాక్‌వర్డు కాదు రాష్ట్రానికే బ్యాక్‌బోన్‌లాంటి వారన్నారు. జగన్ దుర్మాగపు అలోచనలు వల్ల రాష్ట్రంలో ఉన్న యుత చాలా హీన స్థితి జీవిస్తున్నారని అరోపించారు. డిగ్రీలు చదువున్న యువకులు చేస్తే వాలంటరీ ఉద్యోగము చేయాలా కాదంటే బ్రాదీషాపుల్లో సీసాలు అమ్మెవిదముగా తయారు చేస్తున్నారని అరోపించారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం ఎన్నో పరిశ్రమలు వచ్చాయి వాటి వల్ల ఎంతో మంది యువత ఉద్యోగాలు చేశారని ఈయన వచ్చిన పిదపఉన్న పరిశ్రమలు కూడా పోరాపోతున్నాయని అరోపించారు. అలాగే గతంలో ఎన్నో గురుకుల పాఠశాలను ప్రారంబించారని చెప్పారు. నోరు మెదిపితే కేసులు పెట్టుతు రాష్ట్రంలో ఉన్న యువతను భయబ్రాతులకు గురి చేస్తున్నారని అరోపించారు. ఈ ప్రభుత్వం వచ్చిన పిదప 70మంది బిసి నాయకులను హత్య చేయించారని అరోపించారు. ఈయన దనదాహమునకు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి నెత్తిన రూ 2లక్షల అప్పు ఉందని చెప్పారు. కేవలము ఎన్నికల కోసం బిసిల మీద కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు. అంత ఎందకు కడప జిల్లా ఒక్క బిసి నాయకుడికైప పదవులు వచ్చాయా అంటు ప్రశ్నించారు.

## వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** గూడూరు మండలంలోని జులకల్ గ్రామ వైసీపీ సర్పంచ్ విద్యావతి మంగళవారం తన అనుచరులతో జిల్లా టీడీపీ నాయకులు డి. విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి విష్ణువర్ధన్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైకాపా పార్టీలో సర్పంచులుగా గెలిచిన తరువాత నుంచి గ్రామ అభివృద్ధి కొరకు తాను ఏమి చేయలేక పోయ్యానన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో ఉన్న ఒక వర్గం నాయకుల ప్రమేయం వల్ల అభివృద్ధి కుంటుపడిందన్నారు. అందుకే తాను వైసీపీ పార్టీని వీడాల్సి వచ్చిందన్నారు. టీడీపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వాన్న గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈమె వెంట వైసీపీ నాయకులు దామోదర్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డిల అనుచర వర్గాలు ఉన్నారు.

## మేము సిద్దం మా బూత్ సిద్దమే



**కోవెలకుంట్ల, పిబ్రవరి 27, ప్రభాతవార్త :** రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల కోసం వైసిసి పార్టి ఏర్పాటు చేసిన బూతఖ కన్వీనర్లతో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విడివిడిగా నియోజక వర్గాల శాసన సభ్యులు, బూత్ కన్వీనర్లతో సమీక్ష చేస్తున్నారు. అందులో బాగంగ బనగానపల్లె నియోజక వర్గ శాసన సభ్యులు కాటసానిరామిరెడ్డి, బూత్ కన్వీనర్లతో విడివిడిగా సమక్ష చేపట్టారు., ఇందులో కోవెలకుంట్లకు చెందిన మాజీ మార్కెట్ యాడు చైర్మన్ , ప్రస్తుత వైసిపి మండల పార్టి అద ్యక్షులు అయిన బివినాగార్జునరెడ్డితో సంజామల మండల ఉపాద్యాక్షలు, చిన్నబాబు, జెడ్‌పిసి సభ్యులు మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అవుకు మండల కన్వీనరు కాటసానితిరుపాల్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ మేము సిద ్దం,. మా బూతుకూఐడా సిద్దమే అన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు అభ్యసన కిట్లు పంపిణి



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** మేధో వైకల్యం కలిగిన దివ్యాంగ బాల బాలికలు సమాజంలో కూడ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ముందజలో ఉండాలని సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ జిల్లా విద్యాశాఖ అధికారి కె సుధాకర్‌రెడ్డి విలీన విద్య సమన్వయకర్త రఘురామిరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం రీజనల్ సెంటర్ నెల్లూరు అధ్వర్యంలో దివ్యాంగుల పిల్లలకు అభ్యసన సామాగ్రి ఎం ఆర్ కిట్‌లను పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మేధోవైకల్యం గల దివ్యాంగులకు విద్యలో సామా గ్రి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. దివ్యాంగ బాలికలకు సామాగ్రిని ఉపయోగించేటట్లుగా చేయాల్సి ందిగా సెల్‌ఫోన్లకు, టివిలకు దూరంగా ఉంచి ఈ పిల్లలు అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్క తల్లితండ్రి, ఉపాధ్యాయుడు కృషిచేయాలని అందుకు కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిఆర్‌సి నెల్లూరు రిహాబిలిటేషన్ అఫీసరు ప్రవీణ్‌కుమార్ అభ్యసన సమాగ్రి గురించి వాటి ఉపయోగాల గురించి క్లుప్తంగా తల్లిదండ్రులకు తెలియ జేశారు. శ్రీనివాసులు, దామోదర్, రిసోర్స్ టీచర్లు పాల్గొనడం జరిగింది

## అంతిమంగా నాతో నడిచిన టీడీపీ శ్రేణులదే నిర్ణయం : ధర్మవరం సుబ్బారెడ్డి



**బేతంచెర్ల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో రెండున్నర సంవత్సరాల పాటు టీడీపీ పార్టీ శ్రేణులు నాతో నడిచిన నాయకులు, కార్యకర్తలదే అంతిమ నిర్ణయమని డోన్ నియోజకవర్గ టీడీపీ నాయకుడు ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి అధ్యక్షతన కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా టీడీపీ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంతోపాటు ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వయనా ప్రకటించడం జరిగిందని అయితే ఈనెల 24వ తేదిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించిన జాబితాలో కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేరును ప్రకటించడం జరిగిందన్నారు. ఏ కారణాలచేత ఆయన పేరును ప్రకటించారో ఇప్పటి వరకు అధిష్ఠానం తనకు తెలియజేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మీ అందరి సహకారంతో పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఇంతవరకు తనతో నడిచిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. మార్చి 2న డోన్‌లో జరిగే బహిరంగసభకు హాజరై నాయకులు, కార్యకర్తలు అభిప్రాయా లను వెల్లడించిన అనంతరం భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిద్దామన్నారు. ఇతరులు గుర్తించిన వదంతుల ప్రకారం తానేమి స్వతంత్ర అభ్యర్థికాని, రెబల్‌గా గాని పోటీ చేయడంలేదని పార్టీలోనే కొనసాగేందుకే సిద్దంగా ఉన్నానని అయితే నాతోపాటు నడిచిన మీ అందరికి సముచి స్థానం కల్పించి టిక్కెట్ కేటాయింపుకు గల కారణాలు తెలియజేయాలన్నారు. బహిరంగ సభ అనంతరం తీసుకునే నిర్ణయానికి మీతోపాటు నేను కట్టుబడి ఉంటానని ఆయన అన్నారు. పలువురు కార్యకర్తలు, నాయకులు పార్టీలో కొనసాగుతూనే బీఫాం ఇచ్చేంతవరకు టిక్కెట్ కోసం ప్రయత్నిద్దామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు రూబెన్, మేకల నాగరాజు, లోకేష్ గౌడ్, తిరుమలేష్ చౌదరి, ఎర్రమల నాయుడు, నారాయణస్వామి, ఆవుల రామకృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వేశాఖ ఆధ్వర్యంలో రోడ్ అండర్ బ్రిడ్జి ప్రారంభం





**ఆదోనిలీగల్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త;** ఆదోని రైలే ్వస్టేషన్ ఆధ్వర్యంలో ఎల్‌సీ గేట్ 193ను తీసివేసి ఆ స్థానంలో ఎలాంటి రైలు ప్రమాదాలు జరగకుండా రైలు యొక్క వేగ్నాన పెంచేవిధంగా రోడ్ అండర్ బ్రిడ్జిను నిర్మించినట్లు రైలే ్వ అధికారులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం రోడ్ అండర్ బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగరూరు సర్పంచ్ మోహన్, ఉప సర్పంచ్ సత్యన్న, గ్రామపెద్దలు ప్రహ్లాద, టీటీఈ ప్రసాద్, కాంట్రాక్టర్ ధనుంజయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రైలే ్వశాఖ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రయాణికుల భద్రతే రైలే ్వశాఖ లక్ష్యమన్నారు. నగరూరు, చిగిలి గ్రామాల్లో నివసించే ప్రజలకు ట్రాక్ దాటకుండా చాలా సౌకర్యంగా అటు పక్కఉ ఎడ్లను, సరుకును చేరవేయడానికి ఉపయోగ పడుతుందన్నారు. అనంతరం ఈ వేడుకల్లో 110 మంది స్కూల్ పిల్లలు, ఉపాధ్యాయులు పాల్గొని నృత్యాలు చేశారు. వారికి బహుమతులను ప్రదానం చేశారు. పలువురు విద్యార్థులకు డ్రాయింగ్, వ్యక్తిత్వ పోటీలు, ఎస్‌ఏ రైటింగ్స్ నిర్వమించారు. ఇందులో గెలుపొందిన 9 మంది విద్యార్థులకు 20 మందికి సర్టిఫికెట్‌లు, బహుమతులను అందజేశారు.

## ఆర్థిక సాయం అందజేసిన మాండ్ర..



**నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి, 27, ప్రభాతవార్త :** స్థానిక మున్సి పాలిటీ కార్మికుడు భాస్కర్ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి బాధిత కుటుంబానికి రూ. 20వేలు ఆర్థిక సాయం చేశారు. మృతుడి కుమారుడు సతీష్ తెలుగుయువత నాయకుడుగా టీడీపీ పార్టీలో కొనసాగుతున్నాడు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షే మంతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తల సంక్షేమానికి కూడా కృషి చేస్తుందన్నారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గుండం రమణారెడ్డి, రాష్ట్ర ఎస్‌సి ఆర్గనైజింగ్ కార్యదర్శి గిత్తా జయసూర్య, టీడీపీ నాయకులు భాస్కరరెడ్డి, ముర్తుజావలి, పాల్గొన్నారు.

**టీడీపీలో చేరిక :** నందికొట్కూరుకు చెందిన పలువురు యువకులు మంగళవారం మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. అల్లూరులోని మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నందికొట్కూరుకు చెందిన సాదిక్, సంతోష్, ప్రవీణ్, రాఘవ, అఖిల్, ఈర్షద్, సయ్యద్, కిషోర్, దిలీప్, ముజీబ్‌లతో పాటు పలువురు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు జమీల్ మాట్లాడుతూ వైసీపీలో ఉన్న పలువురు యువకులు టీడీపీ పట్ల ఆకర్షితులై మాండ్ర సమక్షంలో టీడీపీలో చేరారన్నారు.

## గుమ్మనూరు జయరాం అనుచరులు రాజీనామా..

:- దేవనకొండ జడ్‌పిటిసి రామకృష్ణ రాజీనామా



**ఆలూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ మండలం జడ్‌పిటిసి సభ్యుడు రామకృష్ణ మంగళవారం వైసిపి పార్టీకి రాజీనామా చేశారు. అలాగే దేవనకొండ వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, మండలంలోని పలు గ్రామాల్లోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు 200మంది గుమ్మనూరు జయరాం అనుచరులు వైసిపిని వీడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలూరు పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి గుమ్మనూరు జయరాం వెంట నడుస్తామని సమన్వయకర్త విరుపాక్షి సర్పంచ్‌లు, ఎంపిటిసిలను పిలవకపోవడంతో నియోజకవర్గంలోని జగనన్న వీరాభిమానులైన తాము పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా విరుపాక్షిని అధిష్ఠానం నిర్ణయించిందన్నారు. ఆనాటి నుండి నేటివరకు గుమ్మనూరు జయరాం వర్గాన్ని పక్కనపెట్టి ఆయన ముందుకు సాగుతున్నారన్నారు. వైసిపి పార్టీకి వెన్నముకగా పార్టీ అభిమానంతో, సిఎం జగనన్నపై అభిమానంతో కొనసాగుతున్నటువంటి జడ్‌పిటిసి, ఎంపిటిసిలను ఇంతవరకు దేవనకొండ మండలంలో ప్రజాప్రతినిధులను కలవకపోవడాన్ని, పిలిచి సమావేశ పరచకపోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇంతవరకు ఆలూరు ఇంచార్జ్ విరుపాక్షి తమవైపు కన్నెత్తి చూడకపోవడంతో మనస్తాపానికి గురై పార్టీని వీడుతున్నట్లు వారు తెలిపారు. త్వరలో తమ పదవులకు రాజీనామాలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం జగన్ ఆదేశాలు తూచ తప్పకుండా పాటిస్తాం - అంబటి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** ముఖ ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలను కొలిమిగుండ్ల మండలంలో వైసీపీ శ్రేణులు తూచ తప్పకుండా పాటిస్తామని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మంగళగిరిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ఎమ్మెల్యేలు, వైసీపీ మండల కన్వీనర్లు, బూత్ కన్వీనర్ల సమావేశంలో కొలిమిగుండ్ల మండల వైసీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన బూత్ కన్వీనర్లు, ఇతర పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి గురివిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రతినిధులంతా ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇంటింటికి సంక్షేమ పథకాలు, గ్రామ గ్రామనా అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కొలిమిగుండ్ల మండలంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ పార్టీకి గ్రామ గ్రామనా మెజార్టీ వచ్చే విధంగా పార్టీ ప్రతినిధులు పనిచేయడానికి సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

## రాష్ట్రాల అభివృద్ధి దేశాభివృద్ధి




**కర్నూలు విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** భారతదేశంలోని రాష్ట్రాల అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి చెందినట్టేనని భారతీయ జనతాపార్టీ కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని బిజెపి పార్టీ అధ్వర ్యంలో జరిగిన ప్రజాపోరు కార్యక్రమంలో నగరూరు రాఘవేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తిరుపతి ఐఐటి, మంగళగిరిలో ఏఐఐఎంఎస్, తాడేపల్లి గూడెంలో ఎన్‌ఐటి, తిరుపతిలో ఐఐఎస్ఇఆర్, చిత్తూరు శ్రీసిటిలో ఐఐఐటి, విజయవాడలో సిఐపిఇటి, విశాఖపట్నంలో ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్లను భారత ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్రాల అభివృద్ధికై విదా ్య పరిశోధన మరియు అభివృద్ధి డిజైన్ తయారీలో అగ్రగామిగా నెలకోలె ్పందుకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజిలో ఉన్నత విద్యాసంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పవడం జరిగిందని తెలిపారు.

## బాధితులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేసిన ఎంఎల్ఏ

**మంత్రాలయం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలకలడోణ, చెట్నహళ్ళి, కాచాపురం, నారాయణపురం, బూదూరు తదితర గ్రామాల్లో జగనన్న కాలనీలో ఇంటిపట్టాలు మంజూరైన లబ్దిదారులకు ఎంఎల్ఏ వై. బాలనాగిరెడ్డి చేతులమీదుగా మంగళవారం రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఎంఎల్ఏ స్వగ్రామమైన రాంపురంలో లబ్దిదాలరుకు అందజేశారు. చిలకలడోణ-81, చెట్నహళ్ళి-55, కాచాపురం-42, నారాయణ పురం-13, బూదూరు-40 మందికి మొత్తం 231 మంది లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ బాధితులకు ఇంటిస్థలంతో పాటు రిజిస్ట్రేషన్ చేయడం గతంలో ఎప్పుడూ ఏ ప్రభుత్వమూ చేయలేదన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలు స్థలాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే అధికంగా డుబ్బులు ఖర్చు అవుతాయని



పేదలకు భారం కాకూడదనే ఉద్దేశంతోనే ఉచితంగా రిజిస్ట్రేషన్‌లు చేయడం జరిగిందన్నారు. కావున లబ్దిదారులందరూ గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెట్నహళ్ళి సర్పంచ్ ఆంజనేయులు, డిటి రాఘవేంద్ర, ఏఎస్‌ఓ నాగభూషణం విఆర్‌ఓలు భీమయ్య, పవన్, నాగేష్, నతానియేలు తదితరులు పాల్గొన్నారు.